ఈనాడు అనంతపురం

గురువారం 31 ఆగస్టు 2017 16 పేజీలు

జల భాగ్యం!



హెచ్చెల్సీలో అనంత వైపు పరుగులు పెడుతున్న నీరు

- ఆశలు పెంచుతున్న కృష్ణమ్మ, తుంగభద్ర
- ఎగువ నుంచి జలాశయాలకు చేరుతున్న నీరు
- హెచ్చెల్సీ నుంచి నీటి విడుదల ప్రారంభం
- త్వరలో ముచ్చుమర్రి నుంచి హంద్రీనీవాకి కృష్ణమ్మ?

ఈనాడు - అనంతపురం: "కరవు కసిరింది... ఖరీఫ్ సాగు ఎత్తిపోయింది.. కనీసం తాగునీళ్లయినా దక్కుతాయా అని సందేహంతో ఉన్న జిల్లావాసులకు కొంత ఊరట కలిగించే తరుణం ఆసన్నమైంది. మన రాష్ట్రంలో సరైన వర్షాలు లేనప్పటికీ.. ఎగువన కురుస్తున్న వర్షాలతో అటు తుంగభద్ర, ఇటు శ్రీశైలానికి జలాలు తరలి వస్తున్న వేళ త్వరలో అనంతకు కొంత ఎక్కువ మేర జలాలు దక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి." ఏటా జిల్లాలో వర్షాధారంగా దాదాపు 8 లక్షల హెక్టార్లలో వివిధ పంటలు వేస్తారు. ఇందులో ప్రధానంగా వేరుసెనగ సాగే ఎక్కువ. ఈసారి ఖరీఫ్‌లో తీవ్ర వర్షాభావంతో 2.5 లక్షల హెక్టార్లలో మాత్రమే పంటలు వేశారు. అవి కూడా తర్వాత వర్షాలు లేక కొన్నిచోట్ల ఎండుతున్నాయి. ఆగస్టు రెండో మిగతా 7లో



జలపథం

పేరూరు.. భైరవానితిప్ప ప్రాజెక్టులకు ఏడాదిలోగా కృష్ణా జలాలు తెస్తామని మంత్రి దేవినేని ఉమ హామీ ఇచ్చారు. బుధవారం ఆయన మంత్రి సునీత, ఎంపీ కిష్టప్ప, కలెక్టర్ వీరపాండియన్‌తో కలిసి పేరూరు డ్యామ్‌ను పరిశీలించారు.

- 16లో

ఏకరూపం.. బహుదూరం..!

నిధుల కేటాయింపు	పంపిణీ పాఠశాలలు	పంపిణీ అయిన మండలాలు	మిగిలిన మండలాలు	గడువు
రూ.10.96 కోట్లు	3,856	23	40	ఆగస్టు 31



'ఇక్కడ అనంతపురం పాతూరు నంబరు-1 పాఠశాల విద్యార్థులు ప్రార్థన చేస్తున్నారు. అందరూ సమానం అన్న భావన రావాలంటే ఏకరూప దుస్తులు తప్పనిసరి. ఈ ఏడాది దుస్తులు పంపిణీ చేయలేదు. కొందరు గతేడాది ఇచ్చినవి ధరించారు. మరికొందరు సాధారణ దుస్తుల్లో హాజరయ్యారు. ప్రభుత్వం 1నుంచి 8వ తరగతి వరకు విద్యార్థులకు ఏడాదికి రెండు జతల ఏకరూప దుస్తులు ఇస్తోంది. అయితే పాఠశాలలు ప్రారంభమై మూడునెలలు కావస్తున్నా.. నేటికీ సరఫరా కాలేదు.'

- గుంపగుత్తగా అప్పగింత
- ఆప్కోకే అన్ని బాధ్యతలు

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఐకమత్యం, సమానత్వం ఉండాలన్న భావనతో ఏకరూప దుస్తులను ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 8వ తరగతి వరకు విద్యార్థులకు ఏటా రెండు జతల దుస్తులు ఇవ్వాల్సి ఉంది. ఈ బాధ్యతను ఆప్కోకు అప్పగించారు. ఈ ఏడాది పాఠశాలలు ప్రారంభమై మూడునెలలు గడుస్తున్నా.. దుస్తులు అందని పరిస్థితి. నిర్వాహకుల నిర్లక్ష్యమే ఇందుకు కారణమని తెలుస్తోంది. పలు జిల్లాల్లో పంపిణీ పూర్తయింది. మన జిల్లాలో మాత్రం ప్రక్రియ మిగతా 7లో

'జిల్లాలోని 63 మండలాల్లో ప్రతి విద్యార్థికి వెంటనే ఏకరూప దుస్తులు అందాలి. ప్రభుత్వ పాఠశాలల్లోని పేద బిడ్డలకు సకాలంలో అందివ్వకుంటే ఉపేక్షించేది లేదు. ఈ నెలాఖరులోపు విద్యార్థులంతా ఏకరూప దుస్తుల్లో కనిపించాల్సిందే'

\- ఈనెల 10న నిర్వహించిన వీక్షణ సమావేశంలో కలెక్టరు వీరపాండియన్ చెప్పిన మాట ఇది.

వేర్వేరు ప్రమాదాల్లో.. ముగ్గురి మృతి

ఐదుగురికి గాయాలు



శింగనమల: ప్రమాద తీవ్రతకు ధ్వంసమైన కారు


శింగనమల: ప్రమాదంలో మరణించిన ప్రసాద్

రాయలచెరువు(యాడికి), న్యూస్‌టుడే: రాయలచెరువు పంచాయతీ కార్యాలయం ఎదురుగా జాతీయ రహదారిపై మంగళవారం రాత్రి ద్విచక్రవాహనం అదుపుతప్ప ప్రమాదంలో లారీల యజమాని రమేష్‌రెడ్డి(42) మృతి చెందారు. ఇదే ఘటనలో నారాయణస్వామి అనే మరో వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన మేరకు వివరాలు.. రాయలచెరువు స్టేట్ బ్యాంకు సమీపంలో నివసిస్తున్న రమేష్‌రెడ్డి మంగళవారం రాత్రి యాడికి వైపు ఉన్న ఓ ఇంట్లో తన స్నేహితులు ఏర్పాటు చేసిన వేడుకలో పాల్గొని ద్విచక్ర వాహనంలో ఇంటికి బయల్దేరాడు. నగరూరు కూడలి దాటగానే ఎదురుగా రోడ్డు దాటుతున్న నారాయణస్వామి అనే వ్యక్తిని ఢీకొని ద్విచక్రవాహనం అదుపుతప్పడంతో రమేష్‌రెడ్డి కిందపడిపోయాడు. దీంతో ఇద్దరూ తీవ్రగాయాలపాలయ్యారు. గమనించిన స్థానికులు రమేష్‌రెడ్డిని గుత్తి ఆసుపత్రికి తరలించారు. అప్పటికే రమేష్‌రెడ్డి మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. నారాయణస్వామిని కర్నూలు ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. సమాచారం అందుకున్న ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి గుత్తి ఆసుపత్రి వద్దకు వచ్చి విచారం వ్యక్తం చేశారు. రమేష్‌రెడ్డికి నివాళి అర్పించిన వారిలో వైకాపా నాయకులు పెద్దారెడ్డి, బొంబాయి రమేష్‌నాయుడు, ఎంపీపీ రంగయ్య, సర్పంచి గోపాల్‌నాయుడు, వాహనాల తనిఖీ అధికారులు శివప్రసాద్, కరుణసాగర్‌రెడ్డి తదితరులు ఉన్నారు. గాయాలపాలైన నారాయణస్వామి కుమారుని ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాసులు పేర్కొన్నారు.

బుక్కరాయసముద్రం మండలంలో..

బుక్కరాయసముద్రం: బీకేఎస్ మేజర్ పంచాయతీ పరిధిలోని జనచైతన్యనగర్ కాలనీ సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రసాద్(30) అనే వ్యక్తి దుర్మరణం పాలయ్యాడు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. జనచైతన్యనగర్‌కు చెందిన నలుగురు వ్యక్తులు అనంతపురం నుంచి కారులో హెచ్చెల్సీ కాలువ రోడ్డుపై కాలనీకి బయల్దేరారు. దారిలో మలుపువద్ద చిన్నారులు రోడ్డుకు అడ్డంగా రావడంతో డ్రైవర్ బాబ్జి కారును రోడ్డుపక్కకు దించాడు. కారులో ఉన్న ప్రసాద్ భయాందోళనతో కారులో నుంచి కిందికి దూకాడు. తల బలంగా రాయికి తగలడంతో తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. కారులో ప్రయాణిస్తున్న నరేష్, బాబ్జిలకు స్వల్ప గాయాలయ్యాయి. దీంతో బుక్కరాయసముద్రం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.


రమేష్‌రెడ్డి(పాతచిత్రం)

ఆటో- కారు ఢీ

నీర్జాంపల్లి(యల్లనూరు): యల్లనూరు మండలంలోని నీర్జాంపల్లి కొట్టాల వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటో కారు ఢీకొన్న ఘటనలో కల్లూరు గ్రామానికి చెందిన సోమశేఖరనాయుడు(23) తీవ్రంగా గాయపడ్డాడు. అత్యవసర చికిత్స నిమిత్తం పులివెందులకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందినట్లు గ్రామస్థులు తెలిపారు. ఇదే సంఘటనలో చింతకాయమంద గ్రామస్థుడు మునీంద్రకు తీవ్ర గాయాలైనట్లు సమాచారం. వాహనాలు ఏకకాలంలో ఢీకొన్నట్లు పలువురు చెబుతున్నట్లు తెలిసింది.

ఎ.కొండాపురం(పుట్లూరు): పుట్లూరు మండలంలోని ఎ.కొండాపురం గ్రామంలోని తాడిపత్రి- అనంతపురం ప్రధాన రహదారిపై లారీ, 407 వాహనం ఢీకొన్నాయి. ఘటనలో 407 వాహనం డ్రైవరు గుర్రప్ప తీవ్ర గాయాలకు గురయ్యాడు. అత్యవసర చికిత్సల నిమిత్తం తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉందని వైద్యసిబ్బంది తెలిపారు.

అక్రమాస్తుల కేసులో అధికారికి అరదండాలు

ఈనాడు, హైదరాబాద్: అవినీతి నిరోధక శాఖ నమోదు చేసిన అక్రమాస్తుల కేసులో ఓ అధికారికి జైలుశిక్ష విధిస్తూ న్యాయస్థానం మంగళవారం తీర్పు ఇచ్చింది. అక్రమంగా పోగేసిన సొమ్మును న్యాయస్థానంలో డిపాజిట్ చేయాలని ఆదేశించింది. ఇందుకోసం స్థిరాస్తుల్ని అమ్మేందుకు ప్రభుత్వానికి వెసులుబాటు కల్పించింది. అనిశా విభాగం హైదరాబాద్ సిటీ రేంజ్-1 డిఎస్పీ జె.అశోక్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. అనంతపురం బాయిలర్స్ డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ బి.యోగేశ్వరరావుకు అక్రమాస్తుల కేసులో ఏడాది కఠిన కారాగార శిక్షతో పాటు రూ.పది వేల జరిమానా విధిస్తూ హైదరాబాద్ ఏసీబీ కేసుల న్యాయస్థానం ప్రిన్సిపల్ స్పెషల్ జడ్జి కె.శైలజ మంగళవారం తీర్పు వెలువరించారు. జరిమానా కట్టకుంటే మరో రెండు నెలల సాధారణ శిక్ష ఉంటుందని స్పష్టం చేశారు. తన పదవీకాలంలో యోగేశ్వరరావు అక్రమాస్తుల్ని కూడగట్టినట్లు 2002 మార్చి 19న నమోదైన కేసులో విచారణ జరిపిన న్యాయస్థానం ఈమేరకు తీర్పు ఇచ్చారు. తూర్పుగోదావరి జిల్లా అయినవిల్లి మండలం సానపల్లి లంకకు చెందిన యోగేశ్వరరావు 1973-80 మధ్య కాలంలో రామచంద్రాపురం బీహెచ్ఈఎల్‌లో ఇంజినీర్‌గా పనిచేశారు. అనంతరం ఫ్యాక్టరీస్ విభాగంలో బాయిలర్స్ ఇన్‌స్పెక్టర్‌గా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సర్వీసులో చేరారు. 1992లో డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్‌గా పదోన్నతి పొంది 1998 వరకు వరంగల్‌లో, తర్వాత ఏడాదిపాటు హైదరాబాద్‌లో పనిచేశారు. ఆయన అనంతపురంలో పని చేస్తున్న కాలంలో అక్రమాస్తుల వ్యవహారంలో అనిశా కేసు నమోదు చేసింది. హైదరాబాద్ కేపీహెచ్‌బీలో రెండు భవనాలు, అమీర్‌పేట, అనంతపురం జిల్లా పుట్టపర్తిలో రెండ్లు ఫ్లాట్లు, కేపీహెచ్‌బీ, పటాన్‌చెరు అమీన్‌పూర్‌లలో మరో రెండు ఇళ్లు, అమీన్‌పూర్‌లో ఇంటిస్థలం, తూర్పుగోదావరి జిల్లా ముమ్మిడివరంలో వ్యవసాయ స్థలాలు అక్రమంగా సంపాదించినట్లు గుర్తించారు. అతడితోపాటు కుటుంబసభ్యుల పేర్లపై ఉన్న బ్యాంకు ఖాతాల్లో అక్రమంగా నగదు జమ చేసినట్లు తేల్చారు. ఈమేరకు రూ.46,48,268 అక్రమాస్తులున్నట్లు 2006లో అభియోగపత్రం దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం మంగళవారం తీర్పు వెలువరించింది. ఆస్తుల్ని అమ్మి సొమ్ము సమకూర్చేందుకు ప్రభుత్వానికి వెసులుబాటు కల్పించింది.

అల్లుడిపై మేనమామ దాడి


తీవ్రంగా గాయపడిన కృష్ణయ్య

గుంతకల్లు, న్యూస్‌టుడే : మేనమామ కత్తితో పొడవడంతో అల్లుడు తీవ్రంగా గాయపడిన సంఘటన మండలంలోని వైటీ చెరువు గ్రామంలో బుధవారం రాత్రి జరిగింది. కృష్ణయ్య అనేవ్యక్తిని అతని మేనమామ అంజినయ్య కత్తితో దాడి చేసినట్లు గ్రామీణ పోలీసులు చెప్పారు. కృష్ణయ్య తన ఇంట్లో భార్యను మందలిస్తుండగా అంజినయ్య చూసి మందలించాడు. ఇందుకు అల్లుడు మేనమామపై దాడికి దిగాడు. ఈ సందర్భంగా ఇరువురి మధ్య తీవ్ర ఘర్షణ జరిగింది. దీంతో అంజినయ్య అల్లుడిని కత్తితో పొడిచాడు. కృష్ణయ్య పరిస్థితి ప్రమాదకరంగా ఉండటంతో కుటుంబ సభ్యులు వెంటనే పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్చారు. గ్రామీణ పోలీసులు కేసు నమోదు చేసుకొన్నారు. కృష్ణయ్య పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యుల సలహా మేరకు కర్నూలు ఆసుపత్రికి తరలించారు. ఈ దాడిలో అంజినయ్యకూ గాయాలయ్యాయి.

ముద్దాయికి నాలుగేళ్ల జైలు

గుంతకల్లు, న్యూస్‌టుడే : పట్టణానికి చెందిన సుధీర్‌కుమార్ అనేవ్యక్తికి గుంతకల్లు జ్యుడీషియల్ మొదటి తరగతి న్యాయమూర్తి వాసుదేవరావు నాలుగేళ్ల జైలుశిక్ష, రూ.2 వేల జరిమానా విధిస్తూ బుధవారం తీర్పు చెప్పారని రెండో పట్టణ ఎస్.ఐ. వలిబాషు తెలిపారు. సుధీర్‌కుమార్ 2016 ఫిబ్రవరిలో హౌసింగ్‌బోర్డు కాలనీకి చెందిన ఓ వ్యక్తి ఇంట్లోకి ప్రవేశించి దాడికి పాల్పడ్డారని, ఆయన కుమార్తె విషయంలో అనుచితంగా ప్రవర్తించడంతో కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. కేసును సహాయ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సుహాసిని వాదించారని ఎస్.ఐ. వివరించారు.

1350 కిలోల ఉప్పు పొట్లాలు సీజ్


అనంతపురం (అరవిందనగర్), న్యూస్‌టుడే: హిందూపురం పట్టణం పరిగి రోడ్డులోని ఓ దుకాణంలో తూనికలు, కొలతల శాఖ అధికారులు బుధవారం జరిపిన ఆకస్మిక తనిఖీల్లో 1350 పొట్లాలను సీజ్ చేసినట్లు తూనికలు, కొలతల శాఖ అధికారి శంకర్ తెలిపారు. ప్యాకేజీ కమాడిటీ చట్టం మేరకు ఏ వస్తువైనా ఆకర్షణీయంగా పొట్లాల్లో ప్యాక్ చేసి విక్రయించే సమయంలో ఆ పొట్లాలపై తయారుదారు చిరునామా, కస్టమర్‌కేర్ వివరం, అమ్మకం ధర, తేదీ ముద్రించాల్సి ఉందన్నారు. ఉప్పు పొట్లాలపై అలాంటి వివరాలు లేవన్నారు. నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు చేపడుతున్నట్లు గుర్తించామన్నారు. అలాగే ఓ వ్యాపారి ఫ్లష్ డోర్స్‌పై తయారుదారు వివరం, చెక్క మందాన్ని సూచించే కొలతలు తదితర వివరాలు లేకుండా విక్రయిస్తున్నట్లు గుర్తించి 10 తలుపులను సీజ్ చేశామన్నారు.

యువకుడి ఆత్మహత్య

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: రజకనగర్‌కు చెందిన యువకుడు హరి(22) రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ జగదీశ్ తెలిపిన వివరాల మేరకు హరి మంగళవారం రాత్రి వినాయక వేడుకలు చూడటానికి ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. తిరిగి ఇంటికి చేరలేదు. బుధవారం ఉదయం పోలీసు శిక్షణ కళాశాల సమీపంలో రైలు పట్టాలపై శవమై కనిపించాడు. సమాచారం రావడంతో రైల్వే పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు. కుటుంబ సభ్యులు ఘటనా స్థలానికి చేరుకుని బోరున విలపించారు. హరి తండ్రి నాగరాజు ఓటీఆర్ఐలో అటెండర్‌గా పని చేస్తూ పదవీ విరమణ చేశారు. తండ్రి అప్పులు చేయడంతో జీవితంపై విరక్తి చెందిన ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు తెలిపారు.

హత్యకేసులో నిందితుడి అరెస్టు

రెవెన్యూకాలనీ (కదిరి పట్టణం), న్యూస్‌టుడే: కదిరి పట్టణంలోని ఎన్జీవోకాలనీకి చెందిన మల్లీశ్వరిని హత్య చేసిన అశోక్‌ను బుధవారం పోలీసులు అరెస్టుచేసి రిమాండుకు పంపారు. హతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కదిరి డీఎస్పీ వెంకటరమణ తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఎన్జీవో కాలనీకి చెందిన మల్లేశ్వరి భర్త కుమార్ సిమెంటు, ఇటుకలు, రంగుల లైట్లు తయారుచేసి విక్రయిస్తుంటాడు. ఆయన తయారుచేసిన వస్తువులను ఇతర ప్రాంతాలకు తీసుకెళ్లేందుకు కదిరికి చెందిన అశోక్‌కు చెందిన టాటా ఏస్ వాహనాన్ని అద్దెకు తీసుకునేవాడు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య స్నేహం పెరిగింది. ఈ క్రమంలో అశోక్ తరచూ కుమార్ ఇంటికి వెళ్లేవాడు. కుమార్ కుటుంబసభ్యులతో సాన్నిహిత్యం పెంచుకున్న నిందితుడు మల్లీశ్వరికి దగ్గరయ్యారు. వీరి చనువు వివాహేతర సంబంధానికి దారితీసింది. విషయం తెలుసుకున్న మల్లీశ్వరి భర్త కుమార్ భార్యను మందలించాడు. అశోక్‌పై పోలీసులకు ఫిర్యాదుచేశాడు. తరువాత కొద్దిరోజులకు మల్లీశ్వరి అశోక్‌తో కలిసి విశాఖపట్నం వెళ్లిపోయింది. 40 రోజుల తరువాత పిల్లలు గుర్తురావడంతో తిరిగి ఇంటికి వచ్చేసింది. అయినా ఇద్దరి ప్రవర్తనలో మార్పురాలేదు. తన భర్త కుమార్ అడ్డుతొలగించుకుని పిల్లలతో కలిసి అశోక్‌తో ఉండాలనుకుంటున్నట్టు మల్లీశ్వరి తెలిపింది. దీనికి అశోక్ అంగీకరించలేదు. ఈ విషయంలో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. ఒత్తిడి తట్టుకోలేక అతడు కుటుంబాన్ని తిరుపతికి మార్చాడు. మల్లీశ్వరి అక్కడికి కూడా వెళ్లి గొడవకు దిగింది. సర్దిచెప్పి పంపిన అశోక్ ఈ విషయమై చర్చించేందుకు మంగళవారం తనకల్లుకు రావాలని మల్లీశ్వరికి ఫోన్ చేశాడు. తిరుపతి నుంచి తనకల్లుకు వచ్చిన అశోక్ మల్లీశ్వరితో కలిసి కొక్కంటి క్రాస్‌కు వెళ్లాడు. తరువాత మండ్లిపల్లి సమీపంలో రోడ్డుపై కారు ఆపి మల్లీశ్వరిని తన వెంట తెచ్చుకున్న కత్తితో దారుణంగా నరికి హత్యచేశాడు. ఆ తర్వాత కారులోనే మృతదేహాన్ని తీసుకుని తనకల్లు పోలీస్‌స్టేషన్‌కు వచ్చి పోలీసుల ఎదుట లొంగిపోయాడు. కేసు నమోదుచేసిన పోలీసులు అశోక్‌ను అరెస్టుచేసి రిమాండ్‌కు పంపారు. సమావేశంలో కదిరి రూరల్ సీఐ శ్రీధర్‌రాజు, తనకల్లు ఎస్సై శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.


వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ

చికెన్ ధరలు

బ్రాయిలర్ - కేజీ

కోడిమాంసం -	రూ. 160
కోడిమాంసం(స్కిన్‌లెస్) -	రూ.190
బోన్‌లెస్ -	రూ.320
హోల్‌సేల్ లైవ్ -	రూ 90
నాటుకోడి (లైవ్) -	రూ.320
నాటుకోడి మాంసం -	రూ.420

మటన్ ధరలు

పొట్టేలు మాంసం- కేజీ రూ.440
గొర్రె మాంసం- కేజీ రూ.380

చేపలు ధరలు

సాధారణ చేపలు రూ.120
కట్ల రూహు చేపలు రూ.130
బాంగ్డా చేపలు- రూ.200
బోన్‌లెస్ చేపలు- రూ.220
చిన్న టైగర్ రొయ్యలు- రూ.240
పీతలు - రూ.170

కోడిగుడ్లు

డజను గుడ్లు(12) -	రూ.52
హోల్‌సేల్(100) -	రూ.400

మార్కెట్‌లో పట్టుగూళ్ల ధరలు

హిందూపురం, (న్యూస్‌టుడే):

రకము:	బైవోల్టిన్	క్రాస్‌బీడింగ్ (సిబి)
కనిష్ఠధర:	342.00	295.00
గరిష్ఠ ధర:	523.00	375.00
సగటు ధర:	459.00	331.00

తెరపై ఈనాడు

అనంతపురం

- గంగ... అర్జున్‌రెడ్డి
- గౌరి.... ఫిదా
- గాయత్రి.. వివిపి2
- గౌతమి... లై
- త్రివేణి... వివేకం
- తరంగిణి... ఆనందో బ్రహ్మ
- తేజస్విని... ఏ జంటిల్‌మ్యాన్
- శాంతి... నేనే రాజు నేనే మంత్రి
- సుధ.. అర్జున్‌రెడ్డి
- స్వప్న... గజ్జల గుర్రం
- ఎస్వీ సినిమ్యాక్స్.. జయ జానకి నాయక
- నీలిమ... అమీ తుమీ

ఎవరి వాదన వారిదే!



హాజరైన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

- తాగేందుకే హెచ్చెల్సీ నీరు
- తాడిపత్రికి అన్యాయం చేయొద్దన్న ఎంపీ
- శింగనమల ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ అసంతృప్తి
- సాదాసీదాగా సాగిన ఐఏబీ



మాట్లాడుతున్న మంత్రి దేవినేని ఉమ

అనంతపురం(శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: జిల్లా నీటిపారుదల సలహా మండలి(ఐఏబీ) సమీక్ష సాదాసీదాగా సాగింది. గంట లోపే సమావేశాన్ని ముగించేశారు. దీనికి హాజరైన ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు ఎవరి వాదన వారు వినిపించారు. హెచ్చెల్సీ నీటిని తాగేందుకే ఇవ్వాలంటూ చెబుతూనే.. తమ ప్రాంతానికి ఆరుతడి పంటలకు నీరు ఇవ్వాలంటూ మెలిక పెట్టారు. ఆయా ప్రాంతాల రైతుల ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇచ్చేలా మాట్లాడారు. తుదకు హెచ్చెల్సీ ఎస్‌ఈ శేషగిరిరావు ప్రతిపాదిత కార్యాచరణకే ఐఏబీ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఆన్‌అండ్ ఆఫ్ విధానానికే మొగ్గు చూపారు. అయితే తుంగభద్ర బోర్డు(టీబీ) నిర్దేశించిన 25 రోజులు ఆన్, 15 రోజులు ఆఫ్ చేసేలా కాకుండా.. 30 రోజులు ఆన్, 10 రోజులు ఆఫ్ విధానంపై చర్చించారు. దీన్ని ఆమోదిస్తూ బోర్డు అంగీకారానికి పంపాలని నిశ్చయించారు. ప్రస్తుతం టీబీ జలాశయంలో ఉన్న 62 టీఎంసీల ప్రకారం హెచ్చెల్సీ వాటాగా వచ్చే 9.5 టీఎంసీలను కేవలం తాగునీటికే కేటాయించాలని నిర్ణయించారు. ముమ్ముందు తుంగభద్రలోకి వచ్చే నీటిని బట్టి నిర్దేశిత ప్రాంతాల్లోని ఆరుతడి పంటలకు రక్షక తడులు ఇవ్వడానికి అంగీకరించారు. బుధవారం రెవెన్యూ భవన్‌లో కలెక్టర్ వీరపాండియన్ అధ్యక్షతన ఐఏబీ వార్షిక సమీక్ష జరిగింది. దీనికి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి కాలవ శ్రీనివాసులు, ప్రభుత్వ విప్ యామినీబాల, అనంత, కడప ఎంపీలు దివాకర్‌రెడ్డి, అవినాష్‌రెడ్డి, అనంత, కడప, కర్నూలు ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు హాజరయ్యారు.

వారంలో హంద్రీనీవాకు నీరు

తుంగభద్రకు రోజూ 23వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉంది. ఇంకో వైపు కృష్ణా బేసిన్‌లోనూ ఆశించిన మేర నీరు వస్తోంది. వారంలోపు శ్రీశైలం జలాశయం నుంచి హంద్రీనీవా ద్వారా నీరు తెస్తాం. మచ్చుమర్రి వద్ద నాలుగు పంపులు సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించామని మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు తెలిపారు. ఏ ప్రాంతానికి అన్యాయం జరగదు. తాగునీటికే అత్యంత ప్రాధాన్యత ఇస్తామన్నారు. జలవనరులు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల ఉమ్మడి ప్రణాళిక ప్రకారం తాగునీటికి కేటాయిస్తామన్నారు. ఎక్కడా నీటి చౌర్యం జరగకుండా రెవెన్యూ, పోలీసు, జలవనరుల శాఖల యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తామని మంత్రి పేర్కొన్నారు. మరో మంత్రి కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ లేనివిధంగా దయనీయ పరిస్థితి నెలకొంది. హెచ్చెల్సీ కింద రిజిస్టర్ ఆయకట్టు ఉన్నా తాగునీటి అవసరాలు తీర్చాల్సిందేనన్నారు.

ఏటా అన్యాయం జరుగుతోంది

ఐఏబీ సమీక్షలో ప్రథమంగా ఎంపీ దివాకర్‌రెడ్డి తమ అభిప్రాయాన్ని వినిపించారు. తాడిపత్రి ప్రాంతానికి చుక్కనీరు ఇవ్వడం లేదు. ప్రతిసారి అన్యాయం చేస్తూనే ఉన్నారంటూ అక్కసు వెళ్లగక్కారు. ఇంత కంటే ఎక్కువ చెప్పలేను. తన విన్నపాన్ని పరిగణలోకి తీసుకోవాలంటూ కోరారు. హెచ్చెల్సీ పైన ఉండే కాలువల స్లూయిస్‌ను బంద్ చేయాలి. వరి వేయొద్దని రైతులకు గట్టిగా చెప్పాలని సూచించారు. ఈ క్రమంలోనే ఎమ్మెల్సీ శమంతకమణి, శింగనమల ఎమ్మెల్యే యామినీబాల అసంతృప్తి, ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రాంతానికి ఆయకట్టు ఉంది. గతేడాది చుక్క నీరు ఇవ్వలేదు. శింగనమల చెరువుకు నీరు ఇస్తామని స్వయంగా సీఎం హామీ ఇచ్చారు. కానీ గత కలెక్టర్, ఎస్‌ఈలు అన్యాయం చేశారంటూ ఆవేదన చెందారు. శింగనమల, తాడిపత్రి ప్రాంతాల కాలువలపై తిరుగుతాం. ఎవరికీ అన్యాయం జరగకుండా చూస్తామని మంత్రి దేవినేని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్సీ గోపాల్‌రెడ్డి మాట్లాడారు. రెయిన్‌గన్ల ప్రస్తావన తెచ్చారు. దీంతో మంత్రి కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ సమస్యపై ఇంజినీర్లకు నివేదిక ఇవ్వండి. అధ్యయనం చేస్తారు. మీకు తగిన పరిజ్ఞానం లేదంటూ ఆగ్రహంతో సమాధానం చెప్పారు.

నీరు ఇవ్వకపోతే ప్రజల్లో తిరగలేం

చిత్రావతి జలాశయంలో చుక్కనీరు లేదు. చాలా ప్రాంతాల్లో తాగునీటి సమస్య తలెత్తింది. పది రోజుల్లో చిత్రావతికి నీరు ఇవ్వకపోతే ప్రజల్లో తిరగలేమని పలువురు ప్రజాప్రతినిధులు తెగేసి చెప్పారు. కడప ఎంపీ అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ తాగునీటికి తగినన్ని నీరు ఇవ్వండి. ఆ తర్వాత మిగిలితే ఆరుతడి పంటలకు ఇస్తే మంచిది. తమ ప్రాంతంలో చీనీ పంటకు రక్షక తడులు ఇవ్వాలని కోరారు. ధర్మవరం, పుట్టపర్తి, కదిరి ప్రాంతాల్లో తాగునీటికి తీవ్ర ఇబ్బంది ఉంది. పది రోజుల్లో చిత్రావతికి నీరు ఇవ్వాల్సిందేనని ధర్మవరం, కదిరి ఎమ్మెల్యేలు వరదాపురం సూర్యనారాయణ, చాంద్‌బాషా ప్రస్తావించారు. జిల్లాకు వచ్చే నీటిని సమాన ప్రాధాన్యతలో కేటాయిస్తే మేలని పెనుకొండ ఎమ్మెల్యే పార్థసారథి తెలిపారు. తమ ప్రాంతంలో 20 రోజులకే సరిపోతాయి. జీబీసీ ద్వారా నీరు ఇవ్వాలని గుంతకల్లు ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ కోరారు. హెచ్చెల్సీ పరిధిలో పట్టణ, పల్లెలకు తాగునీటికి పుష్కలంగా ఇవ్వండి. ఆ తర్వాత జీబీసీ, కణేకల్లు కింద ఆయకట్టుకు నీరు ఇచ్చేలా చూడాలని ఉరవకొండ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి సూచించారు. నిర్దేశిత వాటా ప్రకారం సీబీఆర్‌కు మొదట నీరు ఇవ్వాలని కడప ఎమ్మెల్సీ బీటెక్ రవి చెప్పారు. హంద్రీనీవా నీరు ఇవ్వాల్సిందేనని ఆలూరు ఎమ్మెల్యే జయరాం సూచించారు. ఈ సమావేశంలో టీబీ-హెచ్చెల్సీ ప్రాజెక్టు ఆయకట్టుదారుల సంఘం ఛైర్మన్ శ్రీనివాసులరెడ్డి, జేసీ రమామణి, జేసీ-2 ఖాజామొహిద్దీన్, హంద్రీనీవా సీఈ జలంధర్, హెచ్చెల్సీ ఎస్‌ఈ శేషగిరిరావు, హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్‌ఈ సుధాకర్‌బాబు, ఎంఐ ఎస్‌ఈ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



హాజరైన జిల్లా అధికారులు



జాతీయ టెన్నికాయిట్ పోటీలకు ఎంపికైన రాష్ట్ర జట్టు

టెన్నికాయిట్ జట్టు ఎంపిక

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: కేరళలో వచ్చే నెలలో జరగనున్న జాతీయ స్థాయి సబ్‌జూనియర్ టెన్నికాయిట్ పోటీల్లో పాల్గొనే రాష్ట్ర బాలబాలికల జట్లను ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముస్తఫఆలీఖాన్ ప్రకటించారు. ఇటీవల కదిరిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ పాటవాలు చూపిన క్రీడాకారులను జాతీయస్థాయికి ఎంపిక చేశారు. ఎంపికైన జట్లు సెప్టెంబరు 3 నుంచి 7వరకు కేరళలోని త్రిసూర్‌లో జరిగే జాతీయ పోటీల్లో పాల్గొంటాయి. క్రీడాకారులను డీఎస్‌డీఓ బాషామొహిద్దీన్, విశ్రాంత ఎస్పీ రజాక్ అభినందించారు. బాలుర విభాగంలో యశ్వంత్‌కుమార్, సందీప్‌కుమార్ (విజయనగరం), రవికుమార్, అజ్మతుల్లా (కృష్ణా), నివాస్ పాత్రో (శ్రీకాకుళం), త్రిమూర్తులు (తూర్పుగోదావరి) ఎంపికయ్యారు. బాలికల విభాగంలో గంగోత్రి (అనంతపురం), సుమతీ (చిత్తూరు), మౌనిక, శ్రావణి (విజయనగరం), సునంద (కృష్ణా), నాగలక్ష్మి (విశాఖ) ఎంపికయ్యారు.

బయోమెట్రిక్ హాజరు నమోదు

అనంతపురం విద్య: జిల్లాలో బదిలీ అయిన ఉపాధ్యాయులు బయోమెట్రిక్‌లో తమ పేర్లు నమోదు చేసుకోవడానికి అవకాశం కల్పించామని డీఈఓ లక్ష్మీనారాయణ తెలిపారు. పేర్లు ఎలా నమోదు చేసుకోవాలో ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులకు వివరాలు పంపామన్నారు. సెప్టెంబరు 7 నుంచి బయోమెట్రిక్ ద్వారా హాజరు వేయాలన్నారు. అనంతపురం, హిందూపురం, ఉరవకొండ, కదిరి, కళ్యాణదుర్గంలో కార్వేకు సంబంధించిన సాంకేతిక సహాయకులను అందుబాటులో ఉంచామన్నారు.

పేద బిడ్డల ఉన్నత విద్యకు దన్ను

కస్తూరిబాల్లో ఇంటర్ తరగతులు



కస్తూరిబాలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు

అనంతపురం విద్య: పేదింటి బిడ్డల విద్యకు దన్నుగా నిలిచేందుకు కస్తూరిబాగాంధీ బాలికా విద్యాలయాలు (కేజీబీవీ) ఏర్పాటయ్యాయి. జిల్లాలో ఎక్కువ మంది బాలికలు మధ్యలోనే చదువు మానేస్తున్నారనే ఉద్దేశంతో అత్యధికంగా 62 మండలాల్లో విద్యాలయాలను ఏర్పాటు చేశారు. 6వ తరగతిలో ప్రవేశం పొందిన బాలికలకు పదోతరగతి వరకు ఉచిత ఆవాస విద్య అందుతోంది. అయితే పది తర్వాత విద్యార్థినులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పదిలో ఉత్తీర్ణత సాధించినా తల్లిదండ్రులు వివాహం చేస్తున్నారు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని కస్తూరిబాల్లో ఇంటర్ విద్యను ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. బుధవారం జరిగిన వీక్షణ సమీక్షలో రాష్ట్రమానవ వనరుల అభివృద్ధిశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు ఈమేరకు ఆదేశాలు జారీ చేశారు.

మూడు నియోజకవర్గాలకు అవకాశం

జిల్లాలో మొత్తం 14 నియోజకవర్గాల్లో 62 కస్తూరిబా విద్యాలయాలు ఉన్నాయి. ఇందులో 6 నుంచి 10వ తరగతి వరకు మొత్తం 12,468 మంది విద్యార్థినులు విద్యను అభ్యసిస్తున్నారు. 10వ తరగతిలో 2,352 మంది విద్యార్థినులు ఉన్నారు. ఈ విద్యా సంవత్సరంలో మొదటి విడతగా జిల్లాలోని ఉరవకొండ, పెనుకొండ, రాయదుర్గం నియోజకవర్గాల్లో ఒక కేజీబీవీ చొప్పున మూడింటికి అవకాశం కల్పించే యోచనలో ఉన్నారు. ఎంపీసీ, బైపీసీ, హెచ్ఈసీ, సీఈసీల్లో ప్రవేశాలు ఉంటాయి. ఒక్కో గ్రూపునకు 25మంది చొప్పున మొత్తం 100 మందికి అవకాశం కల్పిస్తారు. మూడు కేజీబీవీల్లో కలిసి 300 మందికి ఇంటర్ విద్య అందివ్వాలని నిర్ణయించారు. అయితే తరగతులు ఎప్పుడన్నది స్పష్టత రావాల్సి ఉంది. విధి విధానాలు ఒకటి రెండు రోజుల్లో విడుదల చేయనున్నామని మంత్రి ప్రకటించారు. ఎస్ఎస్ఏ పథక అధికారి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మూడు కేజీబీవీల్లో ఇంటర్ విద్యను ప్రవేశ పెట్టనున్నామని, రెండు మూడు రోజుల్లో ఉత్తర్వులు వస్తాయన్నారు.

హిందూపురం

సజావుగా ముఖాముఖి

పరిగి, న్యూస్‌టుడే: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ల ద్వారా రుణాల మంజూరుకు దరఖాస్తు చేసుకున్నవారికి అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో ముఖాముఖి నిర్వహించారు. ఎంపీపీ సత్యనారాయణ, జడ్పీటీసీ సూర్యనారాయణ, ఎంపీడీవో బాలమునయ్య, సిండికేట్ బ్యాంకు ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

సభలకు అనుమతి తప్పనిసరి

హిందూపురం, న్యూస్‌టుడే: పెనుకొండ పోలీస్ సబ్-డివిజన్‌లో వచ్చేనెల 4 వరకు 30, 30ఎ పోలీస్ యాక్ట్ అమలు చేసినట్లు డీఎస్పీ కరీముల్లా షరీఫ్ తెలిపారు. హిందూపురంతో పాటు అన్ని మండలాల్లోనూ పోలీసుల అనుమతి లేనిదే సభలు, సమావేశాలు నిర్వహించరాదన్నారు. ఎక్కువమంది గుమికూడరాదని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

చట్టాలపై అవగాహనతో ఆరోగ్యకర సమాజం

మణేసముద్రం(హిందూపురం గ్రామీణం),న్యూస్‌టుడే: చట్టాలను అవగాహన చేసుకుంటే ఆరోగ్యకరమైన సమాజం ఏర్పడుతుందని హిందూపురం ఉప తహసిల్దార్ మైనుద్దీన్ పేర్కొన్నారు. రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని మణేసముద్రంలో బుధవారం నిర్వహించిన పౌరహక్కుల సదస్సులో ఆయన మాట్లాడారు. చట్టాలను అర్థంచేసుకొని జీవనం సాగిస్తే ఎలాంటి అవరోధాలనైనా ధైర్యంగా అధిగమించే శక్తి వస్తుందన్నారు. చట్టాలు, హక్కులను ఉల్లంఘించకుండా ఆచరణలో పాటిస్తే సమాజంలో గుర్తింపు లభిస్తుందన్నారు. మాజీ సర్పంచి ప్రసాద్, పౌరహక్కుల సంఘం ప్రతినిధులు, సభ్యులు, గ్రామస్థులు సదస్సులో పాల్గొన్నారు.

చైతన్యంతో అపరిశుభ్రతకు అడ్డుకట్ట

చిలమత్తూరు: ప్రజల్లో పరిసరాల శుభ్రతపై చైతన్యం తీసుకురావాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని సిండికేట్ బ్యాంక్ వీధి, గాంధీబజార్, రహమత్‌నగర్, స్టేట్‌బ్యాంక్ వీధిలో సిబ్బందితో కలిసి తిరిగారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్‌వో మాట్లాడుతూ ప్రస్తుతం కాలానుగుణ వ్యాధులు ప్రబలే అవకాశం ఉండటంతో ప్రజలు జాగ్రత్త వహించాలన్నారు. కాలవలను ఎప్పటికప్పుడు పంచాయతీ సిబ్బందితో శుభ్రం చేయించుకోవాలన్నారు. కాలవల్లో చెత్తా చెదారం వేయకుండా ప్రజలు సహకరించాలన్నారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలోని సౌకర్యాలను సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శివానంద్‌నాయక్, మలేరియా సబ్-యూనిట్ అధికారి శివన్న, సీహెచ్‌వో అశ్వర్థకుమార్ రెడ్డి, ఈవోఆర్డీ శకుంతలమ్మ తదితరులు పాల్గొన్నారు.



సర్వే చేస్తున్న అధికారులు



పరిగిలో నిమజ్జనానికి తరలుతూ




భాస్కరపంతుల వీధిలో..




డీఎల్ రోడ్డులో...

గణనాథులకు ప్రత్యేక పూజలు

హిందూపురం: పట్టణంలో వాడవాడలా వినాయక విగ్రహాలకు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక రూపాల్లో కొలువుదీరిన గణపతులను తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. గురువారం నిమజ్జనోత్సవం నేపథ్యంలో అన్ని ప్రాంతాల్లోని మండపాల వద్ద రద్దీ కనిపించింది. చిలమత్తూరు బీసీకాలనీ, జమ్మిమానువీధిలోని వినాయకులను బుధవారం నిమజ్జనం చేశారు. ప్రత్యేకపూజలు చేయించి ఊరేగింపుగా తీసుకెళ్లారు. పరిగిలోని బోయపేట, వడ్డెర వీధి, 90, 40 ఇళ్ల కాలనీ, కురుబవీధిలో ప్రతిష్ఠించిన బొజ్జగణపయ్యలను ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పరిగి ఎస్ఐ శరత్‌చంద్ర ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.



బెంగళూరు రోడ్డులో..



మార్వాడీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడు



చిలమత్తూరు బీసీకాలనీలో ఊరేగింపు



శ్రీకంఠపురంలో అన్నదానం

ప్రైవేటు పాఠశాల బస్సుకు త్రుటిలో తప్పిన ప్రమాదం

సురక్షితంగా బయటపడిన విద్యార్థులు

లేపాక్షి, న్యూస్‌టుడే: ప్రైవేటు పాఠశాల బస్సుకు త్రుటిలో ప్రమాదం తప్పింది. మండలంలోని గలిబిపల్లికి వెళ్లే రహదారి మూడురోజులుగా కురిసిన చిరుజల్లులకు బురదమయమైంది. బుధవారం ఉదయం గ్రామానికి చెందిన విద్యార్థులను హిందూపురం ప్రైవేటు పాఠశాలకు తీసుకెళ్లేందుకు బస్సు బయల్దేరింది. మార్గ మధ్యంలో బురదలో అదుపుతప్పి పక్కకు ఒరిగింది. అప్రమత్తమైన చోదకుడు విద్యార్థులను కిందకు దించేశాడు. ఆ సమయంలో బస్సులో 10 మంది వరకు విద్యార్థులు ఉన్నారు. వాహనం అలాగే ముందుకెళ్లి ఉంటే పక్కనే ఉన్న నీటికుంటలో పడేదని, చోదకుడు అప్రమత్తం కావడంతో విద్యార్థులు సురక్షితంగా బయటపడ్డారని గ్రామస్థులు తెలిపారు.



రహదారి పక్కకు ఒరిగిన బస్సు

స్థానికుల ఆందోళన... గ్రామానికి వెళ్లే రహదారిని పునరుద్ధరించాలని ఇప్పటికే పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా ఏమాత్రం ప్రయోజనం లేకుండా పోయిందని కోపోద్రిక్తులైన గ్రామస్థులందరూ లేపాక్షి-హిందూపురం ప్రధాన రహదారిపై బైఠాయించారు. తారురోడ్డు వేయాలని నినాదాలు చేశారు. స్పష్టమైన హామీ ఇచ్చేవరకు ఆందోళన విరమించమని భీష్మించారు. ఎస్ఐ శ్రీధర్ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని వారితో మాట్లాడారు. ఫలితం లేకపోవటంతో సర్పంచి జయప్ప అక్కడికి చేరుకుని సెప్టెంబరు 4న ఎమ్మెల్యే బాలకృష్ణ వస్తున్నారని, ఆయనకు సమస్య వివరించి రహదారిని పునరిద్ధరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.



ఆందోళన చేస్తున్న గలిబిపల్లి గ్రామస్థులు

కరవు నివారణ చర్యలు చేపట్టండి

చిలమత్తూరు, న్యూస్‌టుడే: కరవు నివారణ చర్యలు చేపట్టాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సిద్ధారెడ్డి, సీపీఎం డివిజన్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ జిల్లా అధికారులను కోరారు. బుధవారం స్థానిక బస్టాండ్ ఆవరణలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆటో జాత నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ నిరుద్యోగభృతి వెంటనే ఇవ్వాలని, వరస కరవు దృష్ట్యా చిలమత్తూరు మండల రైతులను ఆదుకోవాలన్నారు. ఇక్కడి పరిశ్రమల్లో స్థానికులకే ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వినోద్‌కుమార్, సీపీఎం మండల కార్యదర్శి లక్ష్మీనారాయణ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, సీఐటీయూ నాయకులు వెంకటేశు, రైతులు ఆదినారాయణరెడ్డి, సీపీఎం నాయకులు నరసింహప్ప, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షి: జిల్లాలో కరవు నివారణచర్యలు చేపట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనట్లు సీపీఎం నాయకులు ఆరోపించారు. స్థానిక బస్టాండు వద్ద నిర్వహించిన జీపుజాతలో ఆ పార్టీ ప్రతినిధులు మాట్లాడారు. పెట్టుబడులు అందక రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారని, ఉపాధి పనులు గిట్టుబాటవక కూలీలు వలస వెళ్తున్నారన్నారు. గురువారం తహసీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రతినిధులు చంద్రశేఖర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, ప్రవీణ్, వినోద్, నరసింహప్ప తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రవీణ్

హిందూపురం

అధికారుల వాగ్వాదం!

చిలమత్తూరు, న్యూస్‌టుడే: చిలమత్తూరు ఎంపీడీవో కార్యాలయంలో అధికారుల మధ్య వాగ్వాదం జరిగింది. బుధవారం పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో శివానంద్‌నాయక్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమయంలో సూపరింటెండెంట్‌కు, ఓ పంచాయతీ కార్యదర్శి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. పంచాయతీ సమాచారాన్ని సేకరించి తీసుకొచ్చిన కార్యదర్శిపై సూపరింటెండెంట్ మండిపడ్డారు. ఇది మాటలయుద్ధానికి దారితీసింది.

పథకాలు సద్వినియోగం చేసుకోండి

మొరసనపల్లి(చిలమత్తూరు), న్యూస్‌టుడే: ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ నౌజియాబాను పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోని మొరసనపల్లి, చాగలేరు, సోమఘట్ట గ్రామాల్లో లబ్ధిదారులకు గొర్రెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల పశువైద్యధికారి సుదర్శన్‌రెడ్డి, క్షేత్రాధికారి కార్తీక్, తెదేపా నాయకుడు అన్సర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు పురంలో నిమజ్జనం

❖ కట్టుదిట్టమైన ఏర్పాట్లు ❖ ఉదయం 9 గంటలకే ప్రారంభం



రూట్‌మ్యాప్‌తో దిశానిర్దేశం చేస్తున్న డీఎస్పీ

హిందూపురం, న్యూస్‌టుడే: హిందూపురంలో గురువారం నిర్వహించనున్న వినాయక నిమజ్జనానికి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. వినాయకచవితిని పురస్కరించుకొని వాడవాడలా విగ్రహాలు ఏర్పాటు చేశారు. ఆరు రోజులుగా గణనాథులు ప్రత్యేక పూజలు అందుకొన్నారు. ఇప్పటివరకు శివారు ప్రాంతాలు, ముద్దిరెడ్డిపల్లి, కొట్నూరులోని ప్రతిమలను మూడోరోజునే నిమజ్జనం చేయగా ప్రస్తుతం పట్టణంలో 129 విగ్రహాలు పూజలందుకుంటున్నాయి. నిమజ్జనంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా ఎస్పీ అశోక్‌కుమార్ ఆదేశాల మేరకు డీఎస్పీ కరీముల్లా షరీఫ్, రెవెన్యూ అధికారులు పలుమార్లు శాంతికమిటీ సమావేశాలు ఏర్పాటు చేశారు. బుధవారం విగ్రహ నిర్వాహకులు, పట్టణ ప్రముఖులతో సమావేశం ఏర్పాటు చేసి గురువారం ఉదయం 8.45 నుంచి 9.15 మధ్య విగ్రహాలు కదిలించేందుకు ముహూర్తం బాగుందని, ఆ సమయంలో ఊరేగింపు మొదలుపెట్టాలని సూచించారు. సాయంత్రం 6 గంటలకల్లా నిమజ్జనం పూర్తి చేయాలని అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు.

పకడ్బందీ ఏర్పాట్లు..

విగ్రహాలను తీసుకెళ్లే రూట్‌మ్యాప్‌తో అధికారులకు, సిబ్బందికి డీఎస్పీ దిశానిర్దేశం చేశారు. ఐదుగురు డీఎస్పీలు, 12 మంది సీఐలు, 75మంది ఎస్ఐలు, 500 మంది పోలీసులు, రోబో టీం, రోప్ బృందం, వజ్రా, ప్రత్యేక పోలీస్ బలగాలు బుధవారం సాయంత్రానికే హిందూపురం చేరుకొన్నాయి. బుధవారం సాయంత్రమే విగ్రహాల నిర్వహకులను కలిసి ప్రశాంత వాతావరణంలో నిమజ్జనానికి సహకరించాలని కోరుతున్నారు. గురువారం పట్టణంలోని కొన్ని పాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నారు. ప్రధానరోడ్లలో విద్యుత్తు తీగలు తొలగించి విగ్రహాలు సవ్యంగా సాగేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మద్యం దుకాణాలు బుధవారం రాత్రి 10 గంటల నుంచి శుక్రవారం ఉదయం 10 వరకు మూసిఉంచేలా ఎక్సైజ్ అధికారులు ఆదేశాలు జారీచేశారు.

కొలనులో నీరు..

గుడ్డం రంగనాథస్వామి ఆలయ ఆవరణలోని కోనేరులో విగ్రహాలు నిమజ్జనం చేయనున్న నేపథ్యంలో నాలుగు రోజులుగా మున్సిపల్, రవాణాశాఖ అధికారులు నీటిని నింపుతున్నారు. కోనేరు చుట్టూ భక్తుల తాకిడి పెరగనుండటంతో భద్రతావలయం ఏర్పాటు చేశారు. అగ్నిమాపక అధికారులు గజ ఈతగాళ్లను సిద్ధం చేశారు. మున్సిపల్ అధికారులు క్రేన్లను కూడా అందుబాటులోకి తెచ్చారు. విద్యుత్తు దీపాలు అమర్చారు.



గుడ్డం కొలను వద్ద ఏర్పాట్లు

సూచించిన మార్గంలోనే...

విగ్రహాలను గురునాథ్ సర్కిల్, సద్భావనా సర్కిల్, అంబేడ్కర్ సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా ఐదులాంతర్ల సర్కిల్, టూటౌన్ సర్కిల్‌మీదుగా చిన్నమార్కెట్‌కు చేరుకొంటాయి. అక్కడి నుంచి బెంగళూరు రోడ్డులో వచ్చి బెంగళూరు సర్కిల్ నుంచి ఐదులాంతర్ల సర్కిల్‌కు వెళతాయి. అక్కడి నుంచి డీఎల్ రోడ్డు మీదుగా రైల్వే రోడ్డుకు చేరుకొని మున్సిపల్ రోడ్డు మీదుగా గుడ్డం కొలనుకు చేరుతాయి. ప్రధాన కూడళ్లు, రోడ్లపై ప్రమాదకరమైన టపాసులు పేల్చవద్దని డీఎస్పీ సూచించారు. మద్యం తాగి నిమజ్జనంలో పాల్గొని విధులకు ఆటంకం కలిగిస్తే చర్యలు తప్పవన్నారు.



పురస్కారాన్ని అందుకుంటున్న గంగిరెడ్డి

గంగిరెడ్డికి సేవా పురస్కారం

హిందూపురం గ్రామీణం: గిడుగు రామమూర్తి సేవా పురస్కారాన్ని హిందూపురం చైతన్య స్వచ్ఛంద సేవాసంస్థ అధినేత బి.గంగిరెడ్డి అందుకున్నారు. గిడుగు ఫౌండేషన్ ప్రకటించిన పురస్కారాన్ని 29న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చల్లా కోదండరాం ప్రదానం చేశారు. 40 ఏళ్లుగా స్వచ్ఛందసంస్థ తరపున గ్రామాల్లో సేవలందించడాన్ని గుర్తించి పురస్కారానికి ఎంపిక చేశారు. సంస్థ ఉద్యోగులు, వలంటీర్లు అభినందనలు తెలిపారు.

ముగిసిన మొదటి విడత ఉలవల పంపిణీ

లేపాక్షి, న్యూస్‌టుడే: స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయంలో వారం రోజులుగా నిర్వహిస్తున్న మొదటి విడత ఉలవల పంపిణీ కార్యక్రమం బుధవారం ముగిసినట్లు వ్యవసాయాధికారి సురేంద్రనాయక్ తెలిపారు. చివరిరోజు కంచిసముద్రం, మైదుగోళానికి చెందిన 61 మంది రైతులకు 6.85క్వింటాళ్ల ఉలవలు ఉచితంగా అందించామన్నారు. రెండోవిడత గురువారం లేపాక్షి, చోళసముద్రం, కల్లూరు, కొండూరు, పులమతి రెవెన్యూ గ్రామాల రైతులకు ఉలవలు, అలసందులు పంపిణీ చేస్తామన్నారు. రైతులు పట్టాదారు పాస్‌పుస్తకంతో పాటు ఆధార్‌కార్డు, సెల్‌ఫోన్ తీసుకురావాలని సూచించారు.



సన్మానించిన సహచర ఉద్యోగులు

ఉత్తమ సేవలతో గుర్తింపు

హిందూపురం, న్యూస్‌టుడే: రైల్వేలో మూడు దశాబ్దాలకు పైగా సేవలందించిన అక్కులప్ప అధికారుల మన్ననలు పొందారని ఎస్ఆర్ఎంయూ నాయకుడు శేఖర్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని రైల్వే ఎస్ఈ ఇంజినీరింగ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పదవీ విరమణ సమావేశానికి రైల్వే ఉద్యోగులు పలువురు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ఉత్తమ సేవలతో అక్కులప్ప గుర్తింపు పొందారన్నారు. యూనియన్ కార్యదర్శి కిరణ్, ఉద్యోగులు తిప్పేనాయక్, సతీష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

పెరటికోళ్ల పెంపకంతో ఆదాయం

లేపాక్షి, న్యూస్‌టుడే: పెరటికోళ్ల పెంపకంతో అధిక ఆదాయం పొందొచ్చని పశువైద్యాధికారి హేమలత తెలిపారు. పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో బుధవారం వివిధ గ్రామాలకు చెందిన 14 మంది రైతులకు పెరటికోళ్లు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక్కో రైతుకు 45 కోళ్లతో పాటు వాటి సంరక్షణకు అవసరమైన సామగ్రి అందించామన్నారు. కార్యక్రమంలో కల్లూరు మాజీ సర్పంచి నరసింహప్ప, స్థానిక నాయకులు శ్రీరామప్ప తదితరులు పాల్గొన్నారు.

తెలుగుకు వెలుగునిద్దాం

పెద్దగుడ్డంపల్లి(హిందూపురం గ్రామీణం): తెలుగుకు వెలుగునిద్దామని, భాష విలువను ప్రపంచానికి చాటుదామని బిట్ ఇంజినీరింగ్ కళాశాల ఛైర్మన్ డాక్టర్ పి.చంద్రమోహన్ పేర్కొన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.రమేష్ అధ్యక్షతన బుధవారం కళాశాలలో ఏర్పాటుచేసిన తెలుగుభాషా దినోత్సవంలో ఆయన మాట్లాడారు. తెలుగును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్ఎస్ఎస్ పీఓ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


క్రీడల్లో రాణించాలి... విద్యార్థులు చదువుతో పాటు మానసిక ఉల్లాసాన్ని ఇచ్చే క్రీడల్లో రాణించాలని డాక్టర్ చంద్రమోహన్ పేర్కొన్నారు. జాతీయ క్రీడాదినోత్సవంలో ఆయన మాట్లాడుతూ ధ్యాన్‌చంద్‌ను ప్రతి విద్యార్థి స్ఫూర్తిగా తీసుకొని క్రీడల్లో నైపుణ్యం పెంచుకోవాలన్నారు. కళాశాల మైదానంలో ఛైర్మన్, అధ్యాపకులు, విద్యార్థులు వాలీబాల్ ఆడారు.



వాలీబాల్ ఆడుతున్న ఛైర్మన్ తదితరులు

నవసమాజ నిర్మాణంలో కీలకపాత్ర

కల్లూరు(లేపాక్షి), న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను ఉత్తమపౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని పెనుకొండ డీవైఈవో నాగభూషణం, ఎంపీపీ హనోక్ అన్నారు. కల్లూరు పంచాయతీ మల్లిరెడ్డిపల్లి పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుడు మారుతీశ్రీనివాస్‌ను బుధవారం ఎస్ఎంసీ సభ్యులు సన్మానించారు. ఎంపీపీ మాట్లాడుతూ నవసమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు పెంచడంలో మారుతీశ్రీనివాస్ కృషి చేశారన్నారు. అనంతరం ఆయన్ను సత్కరించారు. కార్యక్రమంలో ఎంఈవో నాగరాజునాయక్, ప్రధానోపాధ్యాయులు శశిధర్, ఉప సర్పంచి రామకృష్ణ, మాజీ సర్పంచి నరసింహప్ప, ఉపాధ్యాయులు మణిమాల, సాయినాథ్, ఫణికుమార్, మోహన్‌బాబు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న డీవైఈవో తదితరులు



సన్మానిస్తున్న ఉపాధ్యాయ బృందం

విద్యాభివృద్ధికి కృషి

కల్లుకుంట(చిలమత్తూరు): మండల పరిధిలోని పలగలపల్లి పంచాయతీ కల్లుకుంట ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ బదిలీపై వెళుతున్న రామకృష్ణను ప్రధానోపాధ్యాయుడు మహేష్ తదితరులు సన్మానించారు. ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి కృషి చేశారని తెలిపారు. చదువుతున్న పాఠశాలకు, తల్లిదండ్రులకు విద్యార్థులు మంచిపేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు రాందాస్‌నాయక్, రవికుమార్, బాలకృష్ణ, మౌళి, ఉపాధ్యాయబృందం, గ్రామస్థులు వెంకటేశు, నరసింహయ్య పాల్గొన్నారు.

కష్టిస్తేనే క్రీడల్లో రాణింపు

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: వ్యాయామ ఉపాధ్యాయులు కష్టించే గుణాన్ని అలవరచుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. బుధవారం అనంతపురంలోని రెవెన్యూ కల్యాణ మండపంలో వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ ప్రభుత్వం వ్యాయామ విద్యకు ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తోందన్నారు. విద్యార్థులకు ప్రత్యేకంగా మార్కులు కేటాయిస్తున్నట్లు గుర్తు చేశారు. కొన్ని పాఠశాలల్లో మాత్రమే మంచి క్రీడాకారులను తయారు చేస్తున్నారన్నారు. గ్రిగ్స్ పోటీల వేదికలను ఎంపిక చేశారు. డిసెంబరులోపు పోటీలు పూర్తి చేయనున్నారు. అనంతరం డీఈఓను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వ్యాయామ విద్య ప్రాంతీయ పర్యవేక్షకులు రామకృష్ణ, ఏడీ చంద్రలీల, ఉపవిద్యాశాఖాధికారి వేణుగోపాల్, వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు లింగమయ్య, ప్రభాకర్ పాల్గొన్నారు.



డీఈఓను సన్మానిస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు

ఒప్పందం మేరకు మార్పు

స్కూల్‌గేమ్స్ కార్యదర్శి పదవిని ఒప్పందం మేరకు ఏడాది తర్వాత మరొకరికి అవకాశం కల్పించాల్సి ఉంటుంది. రెండేళ్ల పదవీ కాలంలో ఇప్పటికే ఏడాది పాటు నరసింహారెడ్డి పని చేశారు. మరో ఏడాది పాటు సత్యనారాయణను ఎంపిక చేశామని డీఈఓ తెలిపారు.

సెకండరీ పాఠశాలల అథ్లెటిక్స్ కార్యదర్శిగా సంజన్న

జిల్లా సెకండరీ పాఠశాలల అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శిగా సంజన్నను నియమించనున్నారు. ఇప్పటికే సీనియారిటీలో ముగ్గురు పేర్లు పరిశీలించారు. అందరి కంటే సీనియర్‌గా ఉన్న సంజన్నకు కార్యదర్శిగా అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయనున్నామని డీఈఓ తెలిపారు.

మౌలిక సదుపాయాల పెంపు

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు పెంచనున్నామని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోని ఎస్ఎస్ఏ అధికారులతో వీక్షణ సమీక్ష నిర్వహించారు. అనంతపురంలోని ఎస్ఎస్ఏ కార్యాలయంలో వీక్షణ సమీక్షకు పీఓ సుబ్రహ్మణ్యం, డీఈఓ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. లేపాక్షి, హిందూపురం, ఉరవకొండలో తాగునీటి సమస్య ఎక్కువగా ఉందని పీఓ తెలిపారు. అదే విధంగా ఉద్యోగులకు జులై నుంచి వేతనాలు మంజూరు చేయాలని విన్నవించారు. ఇకపై ఎస్ఎస్ఏలోని సెక్టోరియల్ అధికారులు పాఠశాలలను సందర్శించాలని మంత్రి ఆదేశించారు.

సాహితీ సేవకు ఆత్మీయ పురస్కారం

రాయదుర్గం, న్యూస్‌టుడే: రాయదుర్గం పట్టణానికి చెందిన కవి కెరె జగదీష్‌కు తెలుగు భాషా దినోత్సవం పురస్కరించుకొని గిడుగు రామ్మూర్తి పంతులు సాహితీ పురస్కారాన్ని అందించి ఘనంగా సత్కరించారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో హైకోర్టు సిట్టింగ్ జడ్జి జస్టిస్ చల్లా కోదండరాంతోపాటు హైకోర్టు విశ్రాంత జడ్జి జస్టిస్ చంద్రకుమార్, గిడుగు రామ్మూర్తి పంతులు మనవరాలు సీతామహాలక్ష్మి, ప్రముఖ విమర్శకులు బిక్కి కృష్ణ తదితరులు జ్ఞాపికను అందించారు. జస్టిస్ చల్లా కోదండరాం మాట్లాడుతూ, తెలుగు భాషాభివృద్ధికి ప్రతి రచయిత తమ వంతుగా కృషి చేయాలని సూచించారు. పలువురు వక్తలు... జగదీష్ రచించిన 'రాత్రి సూర్యుడు' దీర్ఘకావ్యంలో వివిధ అంశాలను ప్రస్తావిస్తూ ప్రశంసించారు. సమాజంలోని అభాగ్యుల జీవితాలను కవులు, రచయితలు తమ రచనల ద్వారా ఆవిష్కరించి వారి జీవితాల్లో వెలుగులు నింపటానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో గిడుగు రామ్మూర్తి పంతులు కుటుంబ సభ్యులు, ప్రతినిధులు బైసా దేవదాస్, నాళేశ్వరం శంకర్ తదితరులు పాల్గొన్నారు.



పురస్కారాన్ని అందుకుంటున్న కెరె జగదీష్

ప్రతి పైసా పేదలకే ఖర్చు

మాల్యవంతం (బత్తలపల్లి), న్యూస్‌టుడే: ఆర్డీటీ సంస్థ స్పెయిన్‌కు చెందిన దాతల సహకారంతో మాల్యవంతం పంచాయతీ వెంకటగారిపల్లి గ్రామంలో నిర్మించిన 21 ఇళ్లను బుధవారం ప్రారంభించారు. నిరుపేదలైన 21 మంది లబ్ధిదారులకు ఒక్కొక్క గృహం రూ.1.65లక్షలతో వీటిని నిర్మించారు. స్పెయిన్‌కు చెందిన 7మంది దాతలు, ఆర్డీటీ రీజినల్ డైరెక్టర్ మల్లికార్జున, సహాయ డైరెక్టర్ రాజశేఖర్‌రెడ్డి, ఏటీఎల్ వేమయ్య ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. ఇంటింటా ముగ్గులు వేసి మామిడి తోరణాలు కట్టారు. ప్రారంభోత్సవం సందర్భంగా రీజినల్ డైరెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ ప్రతి పైసా పేదల కోసం ఖర్చు చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రాంతీయ ఇంజినీరు జ్యోతి, సీవోలు ఆంజనేయులు, జనార్దన్, హరి, అమర్‌నాథరెడ్డి, ఉషా, సత్యనారాయణ, గురుస్వామి, తదితరులు పాల్గొన్నారు.



గృహాలను ప్రారంభిస్తున్న దాతలు

CLASSIFIEDS

BIRTHDAY GREETINGS

మూడవ జన్మదిన శుభాకాంక్షలు



చి॥ తనిష్ సాయి

మా ముద్దుల చిన్నారి చి॥ తనిష్‌సాయి నేడు మూడవ జన్మదినం జరుపుకుంటున్న శుభసందర్భంగా ఇవే మా జన్మదిన శుభాకాంక్షలు. దీవెనలు...

అమ్మమ్మ: E.లక్ష్మి
తాత: E.రామాంజినేయులు
అమ్మ: పల్లవి (గాయిత్రి)
నాన్న: పవన్‌కుమార్
మామ: హరీష్ కుమార్
అత్త: హారిక
అనంతపురం

AUTOMOTIVE

VEHICLES FOR SALE

Ashok Leyland Tanker with 12 KL Capacity in Running Condition of 1997 Make is Ready for Sale at Hindupur. Contact: 93900 20348.

BUSINESS SERVICES

లక్ష్మి గణపతి టెంట్ వర్క్స్ మరియు ట్రేడర్స్: మా వద్ద అన్ని ఫంక్షన్లకు సప్లయర్స్ సామాన్లు లభించును. హరికృప టవర్స్, రైల్వే ఫీడర్‌రోడ్డు, సుజుకీ టువీలర్ షోరూం ఎదురుగా, అనంతపురము. ప్రొ॥ పి.వెంకటేశులు. ✆: 9441665979.

లక్ష్మి గణపతి టెంట్ వర్క్స్ మరియు ట్రేడర్స్: మా వద్ద అన్ని ఫంక్షన్లకు సప్లయర్స్ సామాన్లు లభించును. మామిళ్లపల్లి రోడ్డు, పోతుకుంట రైల్వే బ్రిడ్జి క్రింద, సిద్దార్థ టాకీస్ దగ్గర, ధర్మవరము. ప్రొ॥ పెద్ద వెంకటేశులు. ✆: 96181 96046, 94929 63101.

న్యూలుక్ ఫ్యాషన్స్: మా వద్ద తక్కువ ధరకు జీన్స్ షర్ట్స్ లభించును. మారుతినగర్, పోతుకుంట, నియర్ పోలీస్ స్టేషన్, ధర్మవరం. Y.మారుతి ✆: 8019113836, 9133234885.

WANTED DEALERS/AGENTS

Area Wise Dealers Wanted For ORPAT Fan's Low Investment High Returns Cont Deepak 7013364604, 9246540514.

BUSINESS OFFER

నెలకు రూ.20 వేలు పైగా ఆదాయం. ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్ల అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్రదించు రేవతి: ✆ 91339 39826 & 91339 44326.

ప్రముఖ కంపెనీ Health, న్యూట్రినల్ ప్రొడక్టులకు జిల్లా స్థాయిలో Stock పాయింట్ కావలెను. మార్కెటింగ్, సేల్స్ అవసరం లేదు. పెట్టుబడి 3 లక్షలు. ✆ 97058 99295.

EDUCATION

DMLT (ల్యాబ్ టెక్నీషియన్) 2 సం॥ల కోర్సునకు గత 20 సం॥ల నుంచి అద్భుత విజయాలు సాధిస్తున్న SEEDS పారా మెడికల్ కాలేజ్ నందు 2017-18 సం॥ నకు అడ్మిషన్లు జరుగుచున్నవి. అర్హత ఏదైనా ఇంటర్ పాస్. అర్హులైన SC, ST, BC, EBC, మైనార్టీలకు స్కాలర్‌షిప్ కలదు. కొన్ని సీట్లు మాత్రమే కలవు. సంప్ర: డా॥ A.కేశన్న, SEEDS పారా మెడికల్ కాలేజ్, కమలానగర్, ATP. Cell: 9440255034, 7330865311.

HEALTH CARE

బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యంలేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్ర॥ 96030 55647, 79953 92747.

REAL ESTATE

PLOT FOR SALE

రాయదుర్గంలో అనంతపురం బైపాస్‌రోడ్డుకు ఆనుకుని S.No. 292.3లో క్లియర్ టైటిల్ గల 22 ప్లాట్లు సైజు (25x40) అమ్మకానికి కలవు. సంప్ర: 9441889683.

SHOP FOR SALE

సోములదొడ్డి నందు Ladies Corner అమ్మకానికి కలదు. Furniture, Material కలిపి రూ॥ 55,000/- మాత్రమే. సంప్రదించండి: 8019839767.

JOBS

AADHAR Enrollment Work: Required Qualified Operators/ Supervisors in A.P & T.S ✆ 9334395471/ 9608247907. Mail: aadhaarutl@gmail.com

హిందూపురం, మడకశిర, కొత్తచెరువు, కళ్యాణదుర్గం ప్రాంతాలలో సోనాలికా ట్రాక్టరు షోరూముల నందు సేల్స్ ఎగ్జిక్యూటివ్‌లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువకులు కావలెను. అర్హత, అనుభవము బట్టి ఆకర్షణీయమైన జీతం. 7799951001 / 7799951002.

కళ్యాణదుర్గంలో శ్రీ వాసవి డెంటల్ క్లినిక్ నందు పనిచేయుటకు స్త్రీ అభ్యర్థులు కావలెను. సంప్రదించండి. 9985897927.

ప్రముఖ కంపెనీలలో పనిచేయుటకు, సూపర్‌వైజర్స్, హెల్పర్స్, ITI ఆల్‌ట్రేడర్స్, ప్యాకర్స్ వెంటనే కావలెను. జీ: 17వేలు+OT, రూం+భోజనం ఫ్రీ. Q: 5th- ఏదైనా డిగ్రీ. Ph: 7097123055, 7097422984.

మీజిల్లాలోని కంపెనీలలో Job చేయుటకు సూపర్‌వైజర్స్, హెల్పర్స్, ITI ఆల్ ట్రేడ్స్ కావలెను. జీతం 17 వేలు, OT కలదు. బోనస్ 2 వేలు. రూము+ భోజనం ఫ్రీ. 9618961130, 8125188478.

మీజిల్లాలోని కంపెనీలలో వర్క్ చేయుటకు హెల్పర్స్, సూపర్‌వైజర్స్, మేనేజర్స్, ITI (ఆల్ ట్రేడ్స్) వారు కావలెను. జీతం 13 నుండి 16 వేలు, బోనస్ 2 వేలు, రూము+ భోజనం ఫ్రీ. 8886418433.

నర్సింగ్‌స్టాఫ్ కావలెను: ప్రముఖ చిన్న పిల్లల నర్సింగ్‌హోం నందు పనిచేయుటకు GNM నర్సింగ్‌లో అనుభవం (చిన్న పిల్లల హాస్పిటల్‌లో పనిచేసినవారు) కావలెను. Cont: 9701022122.

ప్రముఖ లిమిటెడ్ కంపెనీలలో డైరెక్ట్ జాబ్ సూపర్‌వైజర్లు, వర్కర్స్, ప్యాకింగ్‌బాయ్స్ కావలెను. జీతం: 13,000- 17,000 రూమ్+ భోజనం ఫ్రీ ✆ 70952 64342, 70952 64386.

మీ జిల్లాలోని కంపెనీలో జాబ్ చేయుటకు సూ॥వైజర్స్, టీంలీడర్స్, కం॥ ఆపరేటర్స్, సె॥గార్డ్స్, రిసెప్షనిస్ట్, టెలికాలర్స్ కావలెను. జీ: 13,300 +OT. రూం+మీల్స్ ఫ్రీ. ✆ 9550193895

అర్జెంట్‌గా కావలెను: SSBS కంపెనీనందు పనిచేయుటకు సూపర్‌వైజర్లు, సీనియర్, జూనియర్ అకౌంటెంట్స్, కం॥ ఆపరేటర్స్, హెల్పర్స్. జీతం: 18 - 24 వేలు. ✆ 72860 55526, 70953 08439.

ప్రముఖ లి॥ కంపెనీలలో సూపర్‌వైజర్లు, హెల్పర్స్, ప్యాకర్స్ వెంటనే కావలెను. జీతం: 13,500/- రూం+ భోజనం ఫ్రీ, Qul: 5th to డిగ్రీ. ✆ 93921 66894, 93921 08176.

హైదరాబాద్ 5 స్టార్‌హోటల్స్‌లో పనిచేయుటకు క్యాటరింగ్‌బాయ్స్ కావలెను. జీతం: 12,000- 14,000. రూం+భోజనం ఫ్రీ. ✆ 9885311366/ 9550284808.

షిప్‌పై ఉద్యోగం 10th పాస్ అయినా యువకులు మర్చంట్ నేవీలో చేరండి మంచి ఉద్యోగం ఉత్తమ జీతము వయస్సు 17.5-25 సం॥లు Ph: 09632455221

Wanted for Domestic /Ship Shipyard Room Boy / Bell Boy / Utility Boy / Heavy / Light Driver / JCB Operator / Fork Lift Fitter / Painter / Carpenter /Mason Doctor (M.B.B.S), Captain (Ship-CDC) Captain Store Keeper, Cashier, Casino Cashier, Bar tender, Store Keeper (F&B) Counter Sales Executive, Security Incharge / Officer Receptionist, A/C Technician. Contact: Overseas Link Job Placement, 15/1&2, Swathi Greatbrands Upstairs, Gandhi Chowk, R.S. Road, Guntakal. Anantapur (D), Ph: 7306232005, 7670910157, 9885387109, 9885380532.

మర్చంట్ నేవీలో ఉద్యోగావకాశం. 10th పాస్ లేదా ఫెయిల్, వయస్సు: 17-29 సం॥లు మంచి జీతం, chouguleshippingservice@gmail.com 09206221409.

Wanted: ATPలో పనిచేయుటకు పార్ట్‌టైమ్‌గా మార్కెటింగ్ చేయుటకు బాయ్ కావలెను. Cont: 9393711283.

ATP నందు మండలాలవారిగా జాబ్ చేయుటకు ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను. అర్హత: Inter, Degree. Sal: 10,000 + Incentive. Contact: 8341292236.

శ్రీరామ్ గ్రూప్‌లో లైఫ్ ఇన్సూరెన్స్‌లో మార్కెటింగ్ చేయుటకు అనంతపురం జిల్లాలో అన్ని మండలాలలో కావలెను. వయస్సు 21 సం॥ పైన Q: Any డిగ్రీ out let manager Sal: 15,000 + ఇన్సెంటివ్ B.D. ఎగ్జిక్యూటివ్ Sal: 10,000 + ఇన్సెంటివ్. ఇంటర్వ్యూ తేది: 31-8-2017. శ్రీరామ్ చిట్స్ ప్రై॥ లి॥ జోనల్ ఆఫీస్, 4వ ఫ్లోర్, దీనా బ్యాంకు పైన, జీసెస్‌నగర్, అనంతపురం. Ph: 9441034781, 9052229665, 8977073489.

అనంతపురంలో జాబ్ చేయుటకు టెలికాలర్స్, రిసెప్షనిస్ట్, కంప్యూటర్ ఆపరేటర్స్, హెల్పర్స్ కావలెను & Bngl మరియు Hyd లలో కూడా జాబ్స్ కలవు. Ph: 7093557442.

అనంతపురం నందు జాబ్ చేయుటకు రిసెప్షనిస్టు, టెలికాలర్స్, కంప్యూటర్ ఆపరేటర్, అకౌంటెంట్, సూపర్‌వైజర్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, మేనేజర్స్ కా॥ Ph: 8885532257.

FACULTY / TEACHERS

Urgently Requirement Abacus Trainer and Service Visiting Person For Ananthapur Dist ✆ 8374023456/ 8886523496.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

జల భాగ్యం!

(మొదటి పేజీ తరువాయి) వారంతోనే ఖరీఫ్‌లో వేరుసెనగ సాగుపై అంతా ఆశలు వదిలేసుకున్నారు. ప్రత్యామ్నాయ పంటలకు విత్తు ఇస్తున్నా రైతులు అంతగా ఆసక్తి చూపడం లేదు. మరోవైపు ఏటా జులై చివర్లో గానీ, ఆగస్టు మొదటి వారం నుంచి గానీ హెచ్చెల్సీ ద్వారా జిల్లాకు వచ్చే తుంగభద్ర జలాలతో పెద్దఎత్తున సాగు జరిగేది. అయితే గత ఏడాది తుంగభద్ర చరిత్రలో ఎన్నడూ లేనంతగా ఎగువ నుంచి రాకపోవడంతో కేవలం తాగునీరు మాత్రమే ఇచ్చారు. అయితే అదే సమయంలో శ్రీశైలానికి ఎగువ నుంచి వచ్చిన భారీ వరదతో హంద్రీనీవా ద్వారా నీటిని జిల్లాకు తీసుకొచ్చి అందులో సగం హెచ్చెల్సీ పరిధిలో ఇచ్చారు. దీంతో కొంత వరకు సాగు, పూర్తిస్థాయిలో తాగునీటి కష్టాలు తీరాయి. ఈసారి ఇప్పటి వరకు అటు కృష్ణమ్మ, ఇటు తుంగభద్ర జలాశయాల్లో నీటినిల్వ లేకపోవడంతో అందరిలో ఆందోళన మొదలైంది. తాగునీటికి కూడా కష్టమనే సందేహాలు వచ్చాయి.

ఎగువ నుంచి ప్రవాహం...

జిల్లావాసుల ఆందోళనకు తెరదించుతూ.. రెండు రోజులుగా తుంగభద్రకు ఎగువ నుంచి నీరు వస్తుండగా, మరోవైపు రెండు, మూడు రోజుల్లో శ్రీశైలానికి కూడా పెద్దఎత్తున నీరు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. తుంగభద్ర జలాశయంలో ప్రస్తుతం 63.67 టీఎంసీల నీరుంది. ఇందులో జిల్లాలో చిత్రావతి సమతుల జలాశయం (సీబీఆర్) పరిధిలో ఉన్న కదిరి, పుట్టపర్తి, ధర్మవరం పురపాలికలు, ఆయా నియోజకవర్గాల్లోని గ్రామాలకు నీటి కష్టాలు మొదలవ్వడంతో యుద్ధప్రాతిపదికన సీబీఆర్‌కు నీరు అవసరమైంది. దీంతో జిల్లా మంత్రి కాలవ శ్రీనివాసులు, జిల్లా అధికారుల విజ్ఞప్తి మేరకు తుంగభద్ర జలాశయ ఇంజినీర్లు బుధవారం నుంచి నీటి విడుదల ఆరంభించారు. ప్రస్తుతం 500 క్యూసెక్కులు చొప్పున నీటిని విడుదల చేయగా, మూడు రోజుల తర్వాత దీనిని 1,500 క్యూసెక్కులకు పెంచనున్నారు. ఈ నీటిని నేరుగా మధ్యపెన్నార్ జలాశయానికి (ఎంపీఆర్) తీసుకొచ్చి, అక్కడి నుంచి సీబీఆర్‌కు, తర్వాత పీఏబీఆర్‌కు తీసుకెళ్లి.. వచ్చే వేసవి వరకు అవసరమైన నీటిని నిల్వ చేస్తారు.

- తుంగభద్ర జలాశయం సామర్థ్యం: **100.86 టీఎంసీలు**
- ప్రస్తుతం నీటి నిల్వ: **63.67 టీఎంసీలు**
- ఎగువ నుంచి వస్తున్న నీరు: **23,438 క్యూసెక్కులు**
- శ్రీశైలం జలాశయం సామర్థ్యం: **215.81 టీఎంసీలు**
- ప్రస్తుత నీటినిల్వ: **23.06 టీఎంసీలు**
- ఎగువ నుంచి రానున్న నీరు: **60 వేల క్యూసెక్కులు**

మరోవైపు తుంగభద్రకు రెండు, మూడు రోజుల నుంచి ఎగువ నుంచి నీరు వచ్చి చేరుతోంది. ప్రస్తుతం 23,438 క్యూసెక్కులు చొప్పున అంటే దాదాపు 2 టీఎంసీలు చొప్పున నీరు వస్తోంది. ఇదే ప్రవాహం కొద్ది రోజులు కొనసాగితే జలాశయంలో నీటి నిల్వ 70-75 టీఎంసీలకు చేరే అకాశాలు ఉన్నాయి.

ఎట్టకేలకు శ్రీశైలంవైపు..

ప్రస్తుతం జిల్లాలో హంద్రీనీవా పథకం ఎంతో కీలకంగా మారింది. హెచ్చెల్సీ ద్వారా జిల్లాకు పూర్తిస్థాయిలో నీరు రానపుడు, హంద్రీనీవా అయినా ఆదుకుంటుందనే భావనతో అంతా ఉన్నారు. తాజాగా శ్రీశైలానికి ఎగువ నుంచి పెద్దఎత్తున ఇన్‌ఫ్లో రానుంది. శ్రీశైలానికి ఎగువన ఆల్మట్టి, నారాయణపూర్ జలాశయాలు దాదాపు కృష్ణమ్మతో నిండాయి. అయితే ఎగువన కురుస్తున్న వర్షాలతో మరింతగా వచ్చే ఇన్‌ఫ్లో అంతటినీ దిగువకు వదలనున్నారు. దీంతో ఈ నీరంతా శ్రీశైలానికి వచ్చి చేరనుంది. కొద్ది రోజులపాటు ఇదే స్థాయిలో ఇన్‌ఫ్లో ఉంటే, శ్రీశైలానికి జలకళ వస్తుంది. ప్రస్తుతం శ్రీశైలంలో 23.06 టీఎంసీల నీటి నిల్వ ఉంది. ఇది 35 టీఎంసీలకు చేరితే.. కర్నూలు జిల్లాలోని ముచ్చుమర్రి ఎత్తిపోతల ద్వారా హంద్రీనీవాకు నీటిని పంపే వీలుంటుంది. శ్రీశైలానికి ఇన్‌ఫ్లో పెద్దఎత్తున రానుండటంతో త్వరలోనే ముచ్చుమర్రి నుంచి హంద్రీనీవాకు నీటిని ఎత్తిపోసే అవకాశాలు ఉన్నాయని హెచ్ఎన్ఎస్ఎస్ ఇంజినీర్లు చెబుతున్నారు. ఈ నీరు కూడా వస్తే జిల్లాలో గత ఏడాది మాదిరిగా పలు చెరువులకు నీరిచ్చేందుకు అవకాశం కలగనుంది.

8న జలహారతి...

ముఖ్యమంత్రి చంద్రబాబు వచ్చే నెల 8న జిల్లాకు రానున్నారు. రాయలసీమలో జలహారతి కార్యక్రమాన్ని నిర్వహించతలపెట్టగా, అది జిల్లా నుంచే ఆరంభించనున్నారు. హెచ్చెల్సీ ద్వారా వస్తున్న తుంగభద్ర జలాలకు గానీ, అప్పటికి ముచ్చుమర్రి నుంచి హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలు జిల్లాకు వస్తే ఆ నీటిని పీఏబీఆర్, ఎంపీఆర్, జీడిపల్లి జలాశయాల్లోగానీ, హెచ్చెల్సీ, హంద్రీనీవా ప్రధాన కాల్వలోగానీ.. ఎక్కడో చోట జలహారతి నిర్వహించనున్నారు. ఈ మేరకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఎక్కడ ఈ కార్యక్రమం ఏర్పాటు చేనున్నారనేది త్వరలో తేలనుంది. దాదాపు ఉరవకొండ నియోజకవర్గంలో ఈ కార్యక్రమం ఉంటుందని తెలుస్తోంది. అలాగే ఇప్పటికే మల్యాల నుంచి జీడిపల్లి వరకు హంద్రీనీవా మొదటి దశ ప్రధాన కాల్వ విస్తరణ పనులు మొదలైనా.. వీటికి అధికారికంగా శంకుస్థాపన చేయలేదు. ఈనేపథ్యంలో ఉరవకొండ నియోజకవర్గ పరిధిలోని ఈ పనులకు సీఎం శంకుస్థాపన కూడా చేయనున్నట్లు సమాచారం. దీంతోపాటు హంద్రీనీవాలో కీలకమైన 36వ డిస్ట్రిబ్యూటరీ పనులకు కూడా సీఎం శంకుస్థాపన చేయనున్నట్లు తెలిసింది. ఈ మేరకు ఎమ్మెల్సీ పయ్యావుల కేశవ్ బుధవారం రాత్రి జలవనరుల శాఖ ఇంజినీర్లతో చర్చించినట్లు తెలిసింది. సీఎం పర్యటన, కార్యక్రమాలకు సంబంధించి త్వరలో పూర్తిస్థాయి షెడ్యూల్ ఖరారు కానుంది.

పొరుగు సేవల శిక్షకుల కేటాయింపు

అనంతపురం క్రీడలు: రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ పొరుగు సేవల ద్వారా జిల్లాకు ముగ్గురు శిక్షకులను కేటాయించారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మంలో పొరుగు సేవల సంస్థ ముఖాముఖి పూర్తి చేసింది. ఇందులో జిల్లా నుంచి పలువురు హాజరు కాగా ముగ్గురికి అవకాశం దక్కింది. టేబుల్ టెన్నిస్ శిక్షకుడిగా ధనుంజయరెడ్డి, హాకీకి చంద్రశేఖర్, జూడోకు రమేష్‌ను శిక్షకుడిగా నియమించారు. వీరికి నియామక ఉత్తర్వులు సదరు ఏజెన్సీ అందించింది. వీరికి నెలకు రూ. 17,500 జీతం లభిస్తుంది. అయితే పొరుగు సేవల సంస్థ ధరావత్తు కింద రూ. 50 వేలు చెల్లించాలని మెలికపెట్టింది. ఈ మొత్తం రెండేళ్ల తర్వాత ఇస్తామని నమ్మబలుకుతున్నా సందేహాలు వ్యక్తమవుతున్నాయి. బుధవారం టీటీ శిక్షకుడు ధనుంజయరెడ్డి, హాకీ శిక్షకుడు చంద్రశేఖర్‌లు డీఎస్‌డీఓ బాషామొహిద్దీన్‌కు ఉద్యోగాల్లో చేరుతున్నట్లు లేఖలు అందించారు. జూడో శిక్షకుడు రమేష్ అందుబాటులో లేకపోవడంతో చేరడానికి సమయం పడుతుంది. ధరావత్తుకు సంబంధించి శాప్ ఏదో ఒక నిర్ణయం తీసుకుంటుందని డీఎస్‌డీఓ తెలిపారు.

ఏకరూపం.. బహుదూరం..!



విద్యార్థులకు పంపిణీ చేసే ఏకరూప దుస్తులు ఇవే

(మొదటి పేజీ తరువాయి) నత్తనడకన సాగుతోంది. మరోవైపు కలెక్టరు ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తున్నారు. విద్యార్థులు బహురూప దుస్తుల్లోనే హాజరవుతున్నారు. కనీసం దసరా నాటికైనా పంపిణీ చేస్తారా లేదా అన్నది ప్రశ్నార్థకంగా మారింది.

తగ్గిన విద్యార్థుల లెక్క

జిల్లాలో గతంలో పోలిస్తే విద్యార్థుల సంఖ్య తక్కువగానే ఉంది. గతేడాది 3,856 పాఠశాలల్లోని 2,82,845 మంది విద్యార్థులకు ఏకరూప దుస్తులు సరఫరా చేశారు. ఇందుకు రూ.11.31 కోట్లు వెచ్చించారు. ప్రస్తుతం 2,79,987 మంది విద్యార్థులకు సరఫరా చేయాలని లెక్క తీశారు. రూ.10.96 కోట్లు కేటాయించారు. 1 నుంచి 8వ తరగతి వరకు బాల, బాలికలకు రెండు జతల చొప్పున సరఫరా చేయాల్సి ఉంది. ఒక్కో విద్యార్థికి రూ.400 చొప్పున ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. వస్త్రానికి రూ. 320, కుట్టు కూలి రూ.80 చొప్పున కేటాయించారు.

ఆప్కోకే బాధ్యతలు

జిల్లాలోని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లోని చిన్నారులకు ఏకరూప దుస్తులను అందించే బాధ్యత ఆప్కోకు అప్పగించారు. గతేడాది వస్త్రం సరఫరా చేసే బాధ్యతను ఆప్కోకు అప్పగించి, కుట్టు పనులు ఆయా మండలాల్లోని మహిళా సంఘాలకు అప్పగించారు. ఇలా వికేంద్రీకరించినా తీవ్ర జాప్యం, రాజకీయ జోక్యం పెరిగింది. ఈ క్రమంలో ఈ ఏడాది వస్త్రం సరఫరాతో పాటు కుట్టు బాధ్యతలు సైతం ఆప్కోకు అప్పగించారు. ఒకేసారి లక్షల మంది విద్యార్థులకు వస్త్రం సరఫరా చేయలేక పోవడంతో పాటు కుట్టు కూడా సాధ్యం కావడం లేదు. జిల్లాకు రూ.10.96 కోట్లు కేటాయించగా.. అందులో రూ.5.50 కోట్లు ఆప్కోకు చెల్లించారు. ఇప్పటివరకు కేవలం 23 మండలాలకు మాత్రమే దుస్తులు సరఫరా చేశారు. ఇంకా 40 మండలాలు మిగిలి ఉన్నాయి. కలెక్టరు ఆదేశాల మేరకు ఈనెలాఖరులోపు పంపిణీ పూర్తి చేయాలి. కానీ ప్రక్రియ పూర్తయ్యేసరికి మరో రెండునెలలు పట్టేలా ఉంది. తక్కువ మంది విద్యార్థులు ఉన్న మండలాలకు ముందుగా పంపిణీ చేస్తున్నట్లు తెలుస్తోంది.

తరగతుల వారీగా పంపిణీ ఇలా..

తరగతి	విద్యార్థులు
1	32,100
2	34,052
3	33,193
4	34,660
5	34,201
6	35,586
7	37,572
8	38,623
మొత్తం:	2,79,987

నెలాఖరులోగా ఇవ్వాల్సిందే

- సుబ్రహ్మణ్యం, ఎస్ఎస్ఏ పథక అధికారి



కలెక్టరు ఆదేశాల మేరకు ఆప్కో అధికారులు నెలాఖరు వరకు గడువు అడిగారు. ఈనెలాఖరులోపు జిల్లాలోని అన్ని మండలాలకు ఏకరూప దుస్తులు సరఫరా చేయాల్సిందే. నిల్వ లేదన్న సాకులు చెబితే ఒప్పుకోం. విద్యార్థులకు కేటాయించిన నిధులు సకాలంలో వినియోగంలోకి రావాల్సిందే.

సరఫరాలో ఆటంకం

- సుదర్శన్‌రావు, ఆప్కో డివిజనల్ మార్కెటింగ్ ఆఫీసరు

కేంద్ర కార్యాలయం నుంచే వస్త్రం, కుట్టు ప్రక్రియ జరుగుతోంది. స్థానికంగా కుట్టు బాధ్యతలను కేంద్ర కార్యాలయం అధికారులే అప్పగించారు. నేరుగా పాఠశాలకు చేర్చడానికి ఆటంకం కలుగుతోంది. ఈ ప్రక్రియ వేగవంతం చేస్తాం.

కరవు నివారణ చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న ఓబులు

17న అనంతలో జాతీయ సదస్సు

లక్ష్మీనగర్(అనంతపురం), న్యూస్‌టుడే: రాయలసీమలో శాశ్వత కరవు నివారణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చర్యలు తీసుకోవాలని రాయలసీమ అభివృద్ధి కమిటీ కన్వీనర్ ఓబులు తెలిపారు. బుధవారం అనంతపురంలోని సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాయలసీమ వెనుకబాటు, సీమ జిల్లాలో కరవు పరిస్థితులు, రైతుల కష్టాలు, కూలీల వలసలు, అన్నదాతల ఆత్మహత్యలు తదితర అంశాలపై చర్చించేందుకు సెప్టెంబరు 17న జడ్పీ సమావేశ భవనంలో జాతీయ స్థాయి సెమినార్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ భూమికి 15 శాతం మాత్రమే నీటిపారుదల జరుగుతోందని, మిగిలిన 85 శాతం వర్షాధారంపైనే ఉందన్నారు. సకాలంలో వర్షాలు పడక రైతులు సాగు చేసిన పంటలు చేతికి అందక అప్పులు మిగులుతున్నాయని వివరించారు. 17న నిర్వహించే సెమినార్‌కు ముఖ్యఅతిథిగా మాజీ రాష్ట్రపతి వి.వి.గిరి మనుమడు, ప్రముఖ జర్నలిస్టు పాలగుమ్మి సాయినాథ్ హాజరవుతారన్నారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ పాల్గొన్నారు.

ఎవరికీ డబ్బులు ఇవ్వొద్దు!

● పక్కాగా బెస్ట్‌అవైలబుల్ పథకం ● విద్యార్థులు కౌన్సెలింగ్‌కు హాజరుకావాలి

కోవూరునగర్(అనంతపురం), న్యూస్‌టుడే: గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం అమలు చేస్తున్న బెస్ట్‌అవైలబుల్ పథకం ద్వారా కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో చదివేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని, లాటరీ ప్రక్రియ ద్వారా ఎంపికైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎవరికీ డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని ఆ శాఖ అధికారి కొండలరావు తెలిపారు. బెస్ట్‌అవైలబుల్ పథకం కింద ఎంపికైన విద్యార్థులకు తామే సీట్లు ఇప్పించామని చెబుతూ కొంతమంది వ్యక్తులు తల్లిదండ్రుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమకు సమాచారం వచ్చిందన్నారు. ప్రభుత్వం గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో చదివించేందుకు నిర్ణయించిందని తెలిపారు. ఎవరైనా ఈ పథకం కింద సీట్లు ఇప్పించామని డబ్బులు అడిగితే ఫిర్యాదు చేయాలన్నారు. లాటరీ ప్రక్రియలో ఎంపికైన విద్యార్థులకు సెప్టెంబరు 1నుంచి 6 వరకూ అనంతపురంలోని బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో కౌన్సెలింగ్ ఉంటుందన్నారు. 1న మూడో తరగతి ప్రవేశానికి దరఖాస్తు చేసుకున్న సుగాలీ విద్యార్థులు, 4న మూడో తరగతికి సంబంధించి ఎరుకల కులానికి చెందిన విద్యార్థులకు, 5న ఐదో తరగతికి దరఖాస్తు చేసుకున్న సుగాలి, ఎరుకల విద్యార్థులు, 6న ఎనిమిదో తరగతికి దరఖాస్తు చేసుకున్న సుగాలి, ఎరుకల కులానికి చెందిన విద్యార్థులు కౌన్సెలింగ్‌కు హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

విపత్తు సమయాల్లో ఆదుకోవాలి

అనంతపురం(వైద్యం), న్యూస్‌టుడే: అగ్ని, గ్యాస్ వంటి ప్రమాదాలను ఎలా ఎదుర్కోవాలన్న దానిపై కనీస అవగాహన ఉండాలని జిల్లా యువజన సంక్షేమ శాఖ, అన్‌సెట్ సీఈఓ వెంకటేశం తెలిపారు. యువజన సంక్షేమం, రెడ్‌క్రాస్, విపత్తు నిర్వహణ శాఖ సంయుక్త సారథ్యంలో మూడు రోజుల శిక్షణ కార్యక్రమం బుధవారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విపత్తులు చెప్పి రావు. ఆకస్మికంగా, ఆపదతో వచ్చే వాటిని ఎదుర్కోవాలన్నారు. విద్యార్థుల్లో విస్తృతంగా చైతన్యం తెస్తున్నాం. ప్రతి కళాశాలల్లోనూ తర్ఫీదులు ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా అగ్నిమాపక అధికారి సత్యనారాయణ, రెడ్‌క్రాస్ జిల్లా ఛైర్మన్ రామకృష్ణ, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ రంగస్వామి, మానవతా సంస్థ అమర్‌నాథ్‌రెడ్డి తదితరులు మాట్లాడారు.

11 నుంచి ఎంఎన్ఓల దీక్ష

అనంతపురం(వైద్యం), న్యూస్‌టుడే: ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న ఎంఎన్ఓ, ఎఫ్ఎన్ఓ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబరు 11 నుంచి నిరసన దీక్ష చేస్తామని ఏపీ వైద్య ఉద్యోగుల సంఘం తెలియజేసింది. బుధవారం ఆ సంఘం నాయకులు నాగరాజు, రాజశేఖర్, రమణయ్య తదితరులు ఆస్పత్రి వైద్య పర్యవేక్షకుడు డాక్టర్ జగన్నాథ్‌కు నోటీసు అందజేశారు. 500 పడకలు కలిగిన ఆస్పత్రిలో కనీసం 159 మందికిపైగా ఎంఎన్ఓ, ఎఫ్ఎన్ఓలు ఉండాలి. కానీ ప్రస్తుతం 32 మంది మాత్రమే ఉన్నారు. పని భారం ఉంది. అందులోనూ స్ట్రెచర్, వీల్‌ఛైర్‌లో రోగులను తీసుకెళ్లడానికి సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని వారు అధికారి దృష్టికి తీసుకెళ్లారు. జీవో 124ను అమలు చేస్తే సమస్య తీరుతుందన్నారు. ఆర్థో ఓటీలోని ఆటో క్లైవ్, ఎలక్ట్రిషియన్, కార్పెంటర్ వంటి పోస్టులు కూడా భర్తీ చేయాలన్నారు.

ఏడు రైళ్లను రద్దు చేసిన అధికారులు

గుంతకల్లు రైల్వే (గుంతకల్లు), న్యూస్‌టుడే : ముంబైలో కురుస్తున్న భారీ వర్షం కారణంగా గుంతకల్లు రైల్వే డివిజన్ గుండా ప్రయాణించే ఏడు రైళ్లను బుధవారం రద్దు చేసినట్లు రైల్వే అధికారులు తెలిపారు. కొన్ని రైళ్లను వేళలు మార్చి నడుపుతున్నట్లు చెప్పారు. ముంబై - బెంగళూరు (11301), కోయంబత్తూరు - ముంబై (11014), చెన్నై - ముంబై (11042), లోకమాన్యతిలక్ - కోయంబత్తూరు (11013), ముంబై - చెన్నై (11041), ముంబై - నాగర్‌కోయిల్ (16339), బెంగళూరు - ముంబై (11302) రైళ్లను రద్దు చేసినట్లు అధికారులు వివరించారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తు

లక్ష్మీనగర్(అనంతపురం), న్యూస్‌టుడే: మొబైల్ సర్వీసింగ్, యంఎస్‌ఆఫీస్, అడ్వాన్స్‌డ్ కంప్యూటర్ నెట్‌వర్కింగ్, ఎలక్ట్రీషియన్, వ్యవసాయ పంపుసెట్ల మరమ్మతులు వంటి వాటిలో 45 రోజులపాటు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు యువజన సంక్షేమశాఖ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబరు 13 నుంచి హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో ఉన్న ఏపీటీఎఆర్‌ఈడీ కార్యాలయంలో శిక్షణ ఉంటుందన్నారు. పది, ఇంటర్ ఉత్తీర్ణత, ఆపై చదివి, 19 నుంచి 30 ఏళ్లలోపు వయసు గల నిరుద్యోగ యువకులు మాత్రమే అర్హులని పేర్కొన్నారు. ఉచిత భోజన సౌకర్యం, రోజువారి రూ.150 స్టైఫండ్ అందజేస్తారన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు కార్యాలయ పనివేళల్లో 040-60026351, 040-29709295 నంబర్లలో సంప్రదించవచ్చని ఆయన తెలియజేశారు.

పీహెచ్‌డీ పరీక్షలకు స్పందన

ఎస్.కె.విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: ఎస్కేయూలో నిర్వహించిన ప్రీపీహెచ్‌డీ పరీక్షలకు విద్యార్థుల నుంచి మంచి స్పందన లభించింది. మొత్తం 194 మంది విద్యార్థులు పేర్లు నమోదు చేసుకున్నారు. రెండు రోజుల పాటు 27 విభాగాల్లో పరీక్షలు నిర్వహించారు. మొత్తం 177 మంది హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రధానాచార్యులు కృష్ణానాయక్, డైరెక్టర్ ఆఫ్ ఎవాల్యూయేషన్స్ ఆచార్య జె.శ్రీరాములు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ సూర్యనారాయణ, డీఆర్ డాక్టర్ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాల్లో మరమ్మతులు

ఎస్.కె.విశ్వవిద్యాలయం : శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలోని వసతి గృహాల్లో ఏ ఒక్క చిన్న సమస్య రాకూడదని రెక్టార్ ఆజపతిరాయ్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం వర్సిటీలోని తుంగభద్ర వసతి గృహంలో పూర్తి స్థాయిలో పనులు కాలేదని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులు విన్నవించారు. ఈ క్రమంలో వెంటనే రెక్టార్ వసతి గృహాన్ని పరిశీలించారు. డ్రైనేజీ విధానం సక్రమంగా లేకపోవడంతో పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కొన్ని గదుల్లో ఇంకా పూర్తిగా విద్యుత్తు వైరింగ్ చేపట్టకపోవడంతో సత్వరమే పూర్తి చేయాలన్నారు. కళాశాల ప్రధానాచార్యులు కృష్ణానాయక్, ఎస్ఈ మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చంద్రగిరి (చిత్తూరు జిల్లా)లో సెప్టెంబర్ 17న యాదవ వధూవరుల వివాహ పరిచయ వేదిక

యాదవ కమ్యూనిటీలో సంబంధాలను అన్వేషించే వారి సౌకర్యార్థం ఈనాడుపెళ్లిపందిరి.నెట్ చంద్రగిరి (చిత్తూరు జిల్లా)లో సెప్టెంబర్ 17న పరిచయవేదిక నిర్వహిస్తుంది.

వేదిక : ఎస్.ఎ.బి. ఫంక్షన్ ప్లాజా, కాలూరు క్రాస్, చంద్రగిరి, చిత్తూరు జిల్లా.

ప్రత్యేకతలివీ....

వధువు/వరుడు, వారి ఇష్టాఇష్టాల పరిచయం. వధువు/వరుడు వివరాలతో కూడిన సి.డి. ఇవ్వబడును. ఈనాడుపెళ్లిపందిరి.నెట్ వెబ్‌సైట్ ద్వారా మీకు నచ్చిన 10 'కాంటాక్ట్ నంబర్స్' 30 రోజుల కాల వ్యవధిలో పూర్తి ఉచితంగా చూసుకునే అవకాశం. ఈనాడుపెళ్లిపందిరి.నెట్ ద్వారా వివాహం జరిగిన వారు 3 నెలల లోపు తెలియచేస్తే రూ॥ 2500/- విలువ గల గిఫ్ట్ కూపన్ అందచేయబడును. పరిచయవేదికకు వచ్చిన వధువు/వరుడుతో కలిపి ముగ్గురు వ్యక్తులకు భోజన వసతి. రిజిస్ట్రేషన్ల సంఖ్య పరిమితం. రుసుము రూ॥ 1900/-. రిజిస్ట్రేషన్ కొరకు వచ్చునపుడు వధువు/వరుడుల ఐ.డి.ప్రూఫ్ (ఆధార్ కార్డ్/పాస్‌పోర్ట్/డ్రైవింగ్ లైసెన్స్/ఓటర్ కార్డ్) తీసుకురావాలి. ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకొనేవారికి 10% తగ్గింపు కలదు. 10% తగ్గింపు పొందుటకు ఆఖరు తేది : 07-09-2017.

మరిన్ని వివరాలకు సంప్రదించండి : ఈనాడు ఆఫీస్, రూమ్ నెం. 9, 2వ అంతస్తు, శ్రీదేవి కాంప్లెక్స్, తిలక్ రోడ్, తిరుపతి. ఫోన్స్ : 9100058126, నెల్లూరు : 9704671294, అనంతపూర్ : 8008551134, కడప : 8008551141, కర్నూలు : 8008551140, తిరుపతి: 9100058126.

వరుడు లేదా వధువులకు సంబంధించిన కార్డ్ సైజ్‌ఫోటో తప్పక వెంట తీసుకురావాలి. నిరంతర ప్రత్యక్ష సేవలు మరియు సమాచారం కొరవారికి నిర్ణీత రుసుముతో ప్యాకేజిలు కూడా లభ్యమవుతాయి. రిజిస్ట్రేషన్స్ ఆన్‌లైన్‌లో కూడా చేసుకోవచ్చు. www.eenadupellipandiri.net

1న సీపీఐ జిల్లా సమావేశం

లక్ష్మీనగర్(అనంతపురం), న్యూస్‌టుడే: సెప్టెంబరు 1న అనంతపురంలోని నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో సీపీఐ జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి జగదీష్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో నెలకొన్న కరవు పరిస్థితులు, రైతుల కష్టాలు, వలసలు, ప్రజల తాగునీటి సమస్య తదితర సమస్యలపై సమావేశంలో చర్చించి భవిష్యత్తు కార్యాచరణను రూపొందిస్తామన్నారు.

హంద్రీనీవా కాలువ పనులు ఆపండి

అధికారులకు హైకోర్టు ఆదేశం

పుట్టపర్తి, న్యూస్‌టుడే: పుట్టపర్తి సమీపంలో జరుగుతున్న హంద్రీనీవా తొమ్మిదో ప్యాకేజీ పనులను వెంటనే ఆపేయాలని హైకోర్టు బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. పుట్టపర్తి సమీపంలో విలువైన భూమిని కోల్పోతున్నామనీ, మార్కెట్ ధరకు అనుగుణంగా పరిహారం అందించాలని రైతులు హైకోర్టును ఆశ్రయించారు. ఏడాదిగా భూసేకరణ వ్యవహారం కోర్టులో నడుస్తోంది. వినాయకచవితి రోజు హంద్రీనీవా అధికారులు, రెవెన్యూ అధికారులు పోలీసు బందోబస్తు మధ్య పనులు చేపట్టారు. పనులను అడ్డుకున్న రైతులను అరెస్టు చేసిన విషయం విదితమే. బాధిత రైతు ముమ్మనేని వెంకట్రాముడు హైకోర్టును ఆశ్రయించగా బుధవారం విచారణ నిర్వహించారు. ప్రభుత్వం తరపున, బాధిత రైతుల న్యాయవాదుల వాదనలను కోర్టుకు వివరించారు. వెంటనే పనులు ఆపేసి.. యంత్రాలను తొలగించాలని హైకోర్టు ఆదేశించింది.

హెచ్చెల్సీకి నీటి విడుదల

అనంతపురం(శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: రెండు మాసాలుగా ఎదురుచూస్తున్న హెచ్చెల్సీ నీటి వ్యవహారం బుధవారం జరిగిన ఐఏబీ సమీక్షతో ఓ కొలిక్కి వచ్చింది. బుధవారం తుంగభద్ర జలాశయం నుంచి హెచ్చెల్సీకి 500 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. ఈ సామర్థ్యాన్ని క్రమంగా పెంచనున్నారు. సెప్టెంబరు 5 నుంచి 1530 క్యూసెక్కుల స్థాయిలో నీరు విడుదల కానుంది. ఈ ప్రకారం నెల రోజులపాటు నిరంతరాయంగా నీరు తీసుకోవాలని నిర్ణయించారు. కణేకల్లు చెరువు ద్వారా మధ్యపెన్నార్ జలాశయానికి(ఎమ్పీఆర్) నీరు వస్తాయి. ఇక్కడ కనీసం 1.25 టీఎంసీలు నిల్వ ఉంటే తప్ప.. దక్షిణ కాలువ స్లూయిస్‌కు అందే పరిస్థితి లేదు. పూర్తిస్థాయి నిల్వ చేరిన తర్వాతే దక్షిణ కాలువ ద్వారా చిత్రావతికి వెళ్తాయి. బుధవారం నాటికి డ్యామ్‌లో 63.67 టీఎంసీలు ఉన్నాయి. దీని ప్రకారం మన వాటా 9.7 టీఎంసీలు రానున్నాయి. సీజన్ ఆఖరు నాటికి దాదాపు 75 టీఎంసీలు దాకా నీరు వచ్చే అవకాశం ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. ఇందులో మన వాటాగా 11.47 టీఎంసీలు లభిస్తాయి. తాగునీటికి పోను.. తక్కిన నీటిని సదరు ప్రాంతాల ఉప కాల్వల ద్వారా ఆరుతడి పంటలకు రక్షక తడులు ఇవ్వనున్నారు.

నీటి విడుదల తేదీలు ఇలా

హెచ్చెల్సీ కింద ఉన్న జలాశయాలకు ఏయే తేదీల్లో నీరు విడుదల చేస్తామన్న దానిపై కార్యాచరణ విడుదల చేశారు. 30 రోజులు ఆన్, 10 రోజులు ఆఫ్ విధానం ప్రకారం చూస్తే... 75 రోజుల దాకా నీరు వస్తాయి. హెచ్చెల్ఎంసీకి సెప్టెంబరు 4న, ఎమ్పీఆర్‌కు సెప్టెంబరు 6న, సీబీఆర్, జీబీసీకి అదే నెల 20న, దక్షిణ కాలువ ద్వారా తాగునీటి వనరులకు సెప్టెంబరు 22న, పీఏబీఆర్‌కు నవంబరు 15న నీరు విడుదల చేస్తారు. సరఫరా, జలాశయాల వద్ద వృథాను లెక్కిస్తే.. మొత్తం 10 టీఎంసీలను అంచనాగా తీసుకుని కేటాయింపులు జరిపారు. హెచ్చెల్సీ ప్రధాన కాలువకు 0.409 టీఎంసీలు, జీబీసీకి 0.864 టీఎంసీలు, పీఏబీఆర్‌కు 2.763 టీఎంసీలు, ఎమ్పీఆర్ దక్షిణ కాలువకు 0.508 టీఎంసీలు, సీబీఆర్‌కు 2.034 టీఎంసీలు, మైలవరానికి 0.201 టీఎంసీలు, వృథా 3.220 టీఎంసీలు ప్రకారం కేటాయించారు.


హెచ్చెల్సీ ఆధార ప్రాంతాలు

- హెచ్చెల్సీ తాగునీటిపై ఆధారపడిన మున్సిపాల్టీ, గ్రామాలు అనేకం ఉన్నాయి. హెచ్ఎల్ఎంసీ కింద రాయదుర్గం పట్టణం, గొడిసలపల్లి, మరో పది గ్రామాలు ఉన్నాయి.



హెచ్చెల్సీకి వస్తున్న నీరు

- జీబీసీ కింద గడేకల్లు, కొనకొండ్ల, గుంతకల్లు పట్టణం.
- పీఏబీఆర్ కింద అనంత నగరం, సత్యసాయి కింద 700 గ్రామాలు, శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం, కళ్యాణదుర్గం పట్టణం, మరో 47 గ్రామాలు, హిందూపురం మున్సిపాల్టీ.
- ఎమ్పీ దక్షిణ కాలువ కింద బుక్కరాయసముద్రం, మరో 19 గ్రామాలు, బి.పప్పూరు, మరో 26 గ్రామాలు, శింగనమల ప్రాంతం.
- సీబీఆర్ కింద కదిరి పట్టణం మరో 99 గ్రామాలు, పుట్టపర్తి పట్టణం, మరో 92 గ్రామాలు, ధర్మవరం పట్టణం, పులివెందుల పట్టణం, మరో 138 గ్రామాలు.
- మైలవరం జలాశయం కింద జమ్మలమడుగు పట్టణం, మైలవరం మండలం.



పట్టణాల్లో బినామీల షాపింగ్

◆ వాణిజ్య సముదాయాల్లో పాగా ◆ అర్హులకు దక్కని అవకాశం

అనంత నగరపాలిక, న్యూస్‌టుడే: పట్టణాల్లోని వాణిజ్య సముదాయాల్లో బినామీలు షాపింగ్ చేస్తున్నారు. అవును.. మీరు చదివింది నిజమే. పురపాలక సంఘం వాణిజ్య సముదాయాల నుంచి అర్హులైన నిరుపేదలకు ప్రయోజనం కలగాలని, పురపాలికకు ఆదాయం సమకూరాలనే లక్ష్యంతో పట్టణాల్లో వీటిని నిర్మించారు. లక్ష్యం అనుకున్న స్థాయిలో నెరవేరటంలేదు. అర్హులను వదిలి అండదండలు ఉన్నవారికే అద్దెలకు కట్టబెడుతున్నారు. రాజకీయ బలాలతో దుకాణ సముదాయాలను సొంతం చేసుకుంటున్నారు. జిల్లాలోని ప్రధాన పట్టణాల్లోని పురపాలక సంఘాల్లో ఇదీ పరిస్థితి.

వాణిజ్యం.. రాజకీయ పెత్తనం

ప్రజలు చెల్లించే పన్నులు, వాణిజ్యసముదాయాల నుంచి వసూలయ్యే అద్దెలు, మార్కెట్‌లీజు ఇవే మున్సిపాల్టీలకు ప్రధాన రాబడి మార్గాలు. ఆదాయం సమకూర్చే వాణిజ్యసముదాయాల్లో రాజకీయ పెత్తనం నెలకొంది. దీంతో నిబంధనల ప్రకారం వాణిజ్యసముదాయాల నిర్వహణ కష్టంగా మారింది. ఫలితం పురపాలక సంఘాల ఆదాయానికి గండిపడుతోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు మంజూరు కావాలంటే స్థానికసంస్థలు ఆదాయం పెంచుకోవాలని సూచిస్తున్నాయి. రాబడిలో కనీసం 90 శాతం వసూలు చేయకపోతే నిధులు నిలిపేస్తామంటూ ప్రభుత్వాలు హెచ్చరించాయి. కాని రాబడి సమకూర్చుకోవడంలో వెనకబడుతున్నాయి. ప్రధానంగా మున్సిపాలిటీలకు చెందిన వాణిజ్య సముదాయాల నుంచి అద్దెరూపంలో ప్రతి నెలా రూ.లక్షలు ఆదాయం ఉంది. అద్దెగదులపై రాజకీయనేతల కన్నుపడింది. బినామీ పేర్లతో తక్కువ అద్దెకు లీజు దక్కించుకొని, ఇతరులకు ఎక్కువ అద్దెకిచ్చుకుంటున్నారు. సక్రమంగా అద్దె చెల్లించకపోవడంతో బకాయిలు పెరిగిపోతున్నాయి. అద్దె రాబట్టడంలో అధికారుల వైఫల్యం కూడా ఉంది. హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం అద్దెగదుల లీజు 25 సంవత్సరాలు దాటితే ఆ గదులకు మళ్లీ వేలం నిర్వహించాలి. గడువుదాటిన గదులకు తిరిగి వేలం నిర్వహించని పరిస్థితి. ఒకవేళ నిర్వహించినా పాతలీజుదారుల నుంచి గదులు ఖాళీ చేయించలేకపోతున్నారు. దశాబ్దాల కిందట నిర్వహించిన వేలంలో తీసుకున్న లీజు ప్రకారమే నేటికీ అద్దెలు అమలు కావడం కూడా పురపాలికల ఆదాయానికి గండిపడుతోంది. రాజకీయ జోక్యంతోనే ఈ తంతు జరుగుతున్నట్లు తెలుస్తోంది.

అనంత నగరంలో దారుణం



టవర్‌క్లాక్ వద్ద నగరపాలిక వాణిజ్య సముదాయం

నగరపాలక సంస్థ: అనంతపురం
వాణిజ్య సముదాయాలు: 05
మొత్తం దుకాణాలు: 413
నెలకు రావాల్సిన ఆదాయం: రూ.20లక్షలు
వస్తున్నది: రూ.13లక్షలు
బకాయిలు: రూ.50 లక్షలు

అనంత నగరపాలక సంస్థలో వాణిజ్య సముదాయం నుంచి నెలకు సుమారు రూ.7లక్షల వరకు ఖజానాకు గండిపడుతోంది. బకాయిలు సుమారు రూ.50 లక్షలు పేరుకుపోయాయి. బకాయిలు ఏటా పెరిగిపోతూనే ఉన్నాయి. 25 సంవత్సరాల లీజు దాటిన గదులు 44 ఉన్నాయి. రాంనగర్, పాతూరు కూరగాయల మార్కెట్ వద్ద ఉన్న షాపింగ్ కాంప్లెక్సులకు 2015లో జులైలో వేలం నిర్వహించారు. వేలంలో ఒక్కోగదికి రూ.45 వేల వరకూ అద్దె రేటు పలికింది. కొందరు గుత్తేదార్లు లీజు దక్కించుకున్నారు. కాని పాతలీజుదారులు గదులు ఖాళీ చేయలేదు. పాత లీజుదారులే గదుల్లో కొనసాగుతున్నారు. గదులు ఖాళీ చేయించి, కొత్తవారికి అప్పగించేందుకు నగరపాలక అధికారులు కనీస చర్యలు కూడా చేపట్టలేదు. మరికొందరు నేతలు రిజర్వేషన్ వర్గాల పేరుపై తక్కువ అద్దెకు లీజు దక్కించుకున్నారు. ఇతరులకు అధిక మొత్తంలో అద్దెకిచ్చుకున్నారు. బినామీలు గదుల్లో పాగావేయడంతో సంస్థకు మరింత నష్టం వాటిల్లుతోంది.

పేరొకరిది.. అద్దె మరొకరికి



పట్టణంలోని పరిగి బస్టాండ్ షాపింగ్ కాంప్లెక్స్

పురపాలక సంఘం: హిందూపురం
వాణిజ్య సముదాయాలు: 04
మొత్తం దుకాణాలు: 107
ఏటా రావాల్సిన ఆదాయం: 1.2కోట్లు

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో పురపాలక సంఘానికి చెందిన నాలుగు దుకాణ సముదాయాల్లో 107 గదులు ఉన్నాయి. వీటి నుంచి ఏటా మున్సిపాల్టీకి రూ.1.2కోట్ల ఆదాయం వస్తోంది. మూడేళ్లుగా ప్రతి నెల అద్దె వసూలు చేస్తున్నారు. తక్కువ అద్దెకు గదులు చేజిక్కించుకొన్నవారు ఎక్కువ ధరకు ఇతరులకు ఇచ్చుకొన్నారు. గదుల్లో బినామీలే ఎక్కువగా కనిపిస్తారు. దీనికి తోడు ప్రతి షాపు వద్ద నిబంధనలకు విరుద్ధంగా ముందు వైపుకు నిర్మాణాలు చేసుకొని విస్తీర్ణాన్ని పెంచుకొని, రెండు, మూడు దుకాణాలుగా విభజించుకొని, రెండు వ్యాపారాలు చేసేవారూ ఉన్నారు. ఇది చాలదన్నట్లు ప్రతి దుకాణం ఎదుట ఉన్న పుట్‌పాత్‌పై తోపుడు బండ్లు పెట్టుకొనేందుకు దుకాణాల వారు అనుమతి ఇస్తూ.. వారి నుంచి రోజు వారి సొమ్ము వసూలు చేస్తుండటం గమనార్హం. ఇవన్నీ పురపాలక రెవెన్యూ అధికారులకు, ఉన్నతాధికారులకు తెలిసినా, అద్దె వసూలైతే చాలన్నట్లు వ్యవహరిస్తున్నారు.

బలవంతులదే రాజ్యం



పట్టణంలోని పురపాలక దుకాణ సముదాయం

పురపాలక సంఘం: రాయదుర్గం
మొత్తం దుకాణాలు: 87
ఏడాదికి వసూలు కావాల్సిన అద్దె: రూ.42.19లక్షలు
అవుతున్నది: రూ.22.82లక్షలు

రాయదుర్గం, న్యూస్‌టుడే: వ్యాపార దుకాణాల్లో 90 శాతం మేర బినామీలే దర్శనమిస్తున్నారు. వారితో ప్రతి నెలా వేలం యజమానులు ప్రతి నెలా బాడుగలు పొందుతున్నా.. పురపాలక సంఘానికి మాత్రం సక్రమంగా చెల్లించటం లేదు. మూడేళ్లకోసారి 33.3శాతం మేర బాడుగలు పెంచాలి. పాలకవర్గం, అధికారులు సకాలంలో రాజకీయ జోక్యంతో స్పందించకపోవటంతో పురపాలక ఆదాయానికి లక్షలాదిరుపాయల మేర గండిపడుతోంది. 2009లో గోడిగడియారం వద్ద పురపాలక అధికారులు కూల్చివేసిన 16 దుకాణాల బాడుగలు వసూలు చేయాల్సి ఉంది. వాటిగురించి పట్టించుకునే వారే కరవయ్యారు. రాజకీయ జోక్యంతో అద్దెలు సైతం ఇష్టానుసారంగా నిర్ణయిస్తున్నారు. 2007నుంచి దాదాపు రూ.20లక్షల మేర సేవాపన్ను వసూలు చేయాల్సి ఉన్నా రాజకీయ జోక్యంతో 2011నుంచి వసూలు చేస్తున్నారు. పురపాలక సంఘంలో మొత్తం87 దుకాణాలు ఉండగా ఏడాదికి రూ.42.19లక్షల బాడుగలు సేవాపన్నులు వసూలు కావాల్సి ఉండగా ఇప్పటి వరకు రూ.22.82లక్షల మేర వసూలయ్యాయి. పురపాలకసంఘంలో అభివృద్ధి పనులు జరగాలన్నా, వివిధ శాఖల్లోని ఒప్పంద కార్మికులకు ప్రతి నెలా జీతాలు ఇవ్వాలన్నా, వీధి దీపాలు వెలగాలన్నా.. ఇతర ఖర్చులకు పన్నుల వసూళ్లు తప్పనిసరి. ఇలాంటి తరుణంలో నాయకుల స్వార్థం, అధికారుల అవినీతితో ఆదాయానికి గండిపడుతోంది. ఐడీఎస్ఎంటి నిధులతో పైఅంతస్తులో నిర్మించిన భవనాలు నిరుపయోగంగా మారాయి. వాటిని దుకాణాలుగా నిర్మిస్తే పురపాలక ఆదాయం పెరుగుతుంది.

రూ. కోట్లు వెచ్చించారు.. వృథాగా వదిలేశారు

పురపాలక సంఘం: ధర్మవరం
వాణిజ్య సముదాయాలు: 08
రావాల్సిన అద్దెలు: రూ.5లక్షలు
వస్తున్నది: రూ.3లక్షలు
నష్టం: రూ.2లక్షలు



పురపాలక కార్యాలయం

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: ధర్మవరం పట్టణంలో రూ.కోట్లు వెచ్చించి వాణిజ్య సముదాయాలు నిర్మించారు. దుకాణాలు వృథాగా మారాయి. ప్రతి నెల పురపాలక సంఘానికి అందాల్సిన అద్దెలు రావడం లేదు. ఆదాయానికి గండి పడుతున్నా.. అధికార యంత్రాంగం అద్దె వసూలుపై దృష్టిసారించటంలేదు. పురపాలకశాఖ పరిధిలో అధికారుల లెక్కల ప్రకారం 8 వాణిజ్య సముదాయాల పక్కా భవనాలు నిర్మాణం చేశారు. దుర్గమ్మ ఆలయం ఒక వైపు వేలం నిర్వహించారు. మరోక వైపు వేలం నిర్వహించలేదు. ఆ గదులు నిరుపయోగంగా మారాయి. ప్రతి నెల సుమారు రూ.3 లక్షలు ప్రస్తుతం అద్దెల రూపంలో ఆదాయం వస్తోంది. అన్నీ దుకాణ సముదాయాల వేలంలో పూర్తిచేసి వినియోగంలోకి వస్తే దాదాపు రూ.5 లక్షల అద్దె వచ్చే అవకాశం ఉంది. ఈ లెక్కన ప్రతి నెల పురపాలకశాఖకు రూ.2 లక్షలు నష్టపోతోంది. రూ.కోట్లు వెచ్చించి నిర్మించిన పాత బస్టాండ్ వద్ద దుకాణాలను ఇతరులు వినియోగిస్తున్నారు. అధికారుల తీరుపై ఇటీవల కౌన్సిల్ సమావేశంలో కోఆప్షన్ సభ్యుడు ప్రకాష్ నిలదీశారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు చొరవ చూపి పురపాలక శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన వాణిజ్య సముదాయాలను వినియోగంలోకి తేవాల్సి ఉంది.

Junior Inter STUDY PLAN

Zoology

In IPE, the Zoology Paper is for 60 marks. Out of the 60 marks, 20 marks are allocated for Very Short Answer Questions [VSAQ : 10 questions × 2 marks], 24 marks are allotted for Short Answer Questions [SAQ : 6 questions × 4 marks] and 16 marks for Long Answer Questions [LAQ : 2 questions × 8 marks]. The syllabus of Zoology is divided into 8 Units. Weightage (approximate) of Marks for each unit is given below:

S. No.	Unit	Marks Allocated
I	Diversity of Living World	06
II	Structural Organisation in Animals	10
III	Animal Diversity - I (Nonchordates)	06
IV	Animal Diversity - II (Chordates)	06
V	Locomotion and Reproduction in Protozoans	08
VI	Biology in Human Welfare	14
VII	*Periplaneta americana* (Type Study)	12
VIII	Ecology and Environment	14

- As there is no choice for VSAQ, all questions should be answered. To answer these questions, all topics are to be understood clearly, read thoroughly and remember the subject matter. Answer for these questions must be direct and brief. For example...

  Q. A person is suffering from bowel irregularity and abdominal pain. His stools contains blood and mucus. Based on these symptoms, name the disease and the causative organism.

Ans. a. Disease : Intestinal amoebiasis / Amoebic dysentery.

b. Causative organism: *Entamoeba histolytica*

- Eight SAQ will be given. One has to answer any six in 15-20 lines each. Some questions are related to drawing the diagram and labelling also. Answer for some SAQ may not be in 20 lines and for some, it may be more than 20 lines. Hence, do not count the number of lines. Write the perfect and complete answer. If diagram is asked, draw it with a sharply pointed pencil and label the parts towards right side. If space is not sufficient, write on left side also. Generally diagrams are asked from the units II and VII.
- Regarding LAQ, three questions will be given. You have to answer any two which are familiar to you. Each answer should be in 45-60 lines. Illustrations are also necessary for these questions. This type of questions are selected from the units II, VI, VII and VIII.

Important...

- *Generally for IPE, the questions for public examination are selected from the list of questions given at the end of each unit of BIE / Telugu Akademi Text Book.*
- *While preparing a unit, first read LAQ. They cover some SAQ and VSAQ.*
- *Then read remaining SAQ. They cover some VSAQ. Then read the remaining VSAQ.*

Generally, the aim of a student joined in Intermediate Bi. P. group is to secure a seat in a reputed Medical College to study M.B.,B.S. or other allied Medical Course. To get a seat in M.B.,B.S. one has to face the National Eligibility Entrance Test (NEET) and secure a good rank. Hence, while preparing for Intermediate Public Examination (IPE), critical, analytical and planned study is required.

ప్రతిభ

Tips to tap good score...



Writer:
K. Sreeramulu
Subject Expert

Syllabus and Questions

I. Zoology - Diversity of Living World

- Generally a two marks question will be given from this unit from branches of Zoology, species, nomenclature etc.
- Four marks question is generally given from basic concepts of classification, species concept and biodiversity.

II. Structural Organisation in animals

- From the topics symmetry-types, body cavity-types two and four marks questions are common. From animal tissues, two and four marks, diagram related questions and sometimes eight marks question may be asked.

III. Animal Diversity - I


- This unit is related to the characters and classification of non-chordates. Two and four marks questions are asked from this unit.
- To study the characters, classification; characters of different classes and examples - one has to prepare tables with the help of your text book. Hence, it becomes easy to remember the features and examples.

IV. Animal Diversity - II


- From this unit two and four marks questions are asked from the characters, classification and examples of chordates.
- As in unit III, prepare tables with the help of your text book. So that it becomes easy to remember the things.

V. Locomotion and reproduction in protozoans

- Generally two and four marks questions will be given from this unit.
- Prepare tables regarding locomotory organelles and examples of protozoans and study them.
- Study the mechanisms of locomotion.
- Practice the diagrams of *Euglena* and *Paramoecium.*
- Read the transverse and longitudinal binary fission and definition of conjugation.



Euglena




Paramoecium

VI. Biology in Human welfare


- As more marks are allocated to this unit, concentrate much on this unit.
- Study the types of parasites, hosts, effects of parasites on their hosts thoroughly.
- Keep special attention on structure, life history and pathogenecity of *Entamoeba histolytica, Plasmodium, Ascaris* and *Wuchereria.*
- Also study the symptoms, causative organism and control of typhoid, Pneumonia, common cold and ring worm disease besides TDA abuse.
- All the three types of questions will be given in this unit.

VII. *Periplaneta americana* (Cockroach)

- This unit contains structure, locomotion and body systems of cockroach.
- From the body systems eight marks question may be asked.
- Practice all diagrams thoroughly for a four marks question.
- As this unit is also allocated by more marks, much attention is needed.



Salivary glands of Cockroach



Mouth parts of Cockroach

VIII. Ecology and Environment

- Like units VI and VII, for this unit also more marks are allotted. At the same time, quantity of subject matter is also more.
- As all the topics are related the activities going on around us, understanding these topics is very easy and interesting also.
- Different definitions, abiotic factors in ecosystem and their effects on organisms; population interactions, adaptations, food chains, food web, energy flow, nutrient cycles, pollution etc. need special attention.
- All the three types of questions will be given in this unit.
- While reading concentrate your mind on the Lesson. Victory is yours.

Remember...

- ✓ You have to read more and more. To acquire good knowledge on particular topics you have to read more. Make note of points of what you read. Because it's all about Latin and Greek terms and terminologies in Zoology.
- ✓ Get the latest edition of Zoology Text Book Published by the Telugu Akademi / Board of Intermediate Education for reference and thorough study of the topics.
- ✓ You have to practice a much. Write the answers again and again. It seems laborious and old fashioned but one advantage through practice is you can improve your writing skills and your writing speed increases.
- ✓ An important aspect in Zoology is diagrams. Diagrams are the key factors during your exam preparation. If you study a topic straight, you might not understand it, but with diagram, the same concept can understood well. And during exams, one method which would more appropriate is, draw the diagram first, you can explain the concept easily referring to the diagram, chances of missing the points will be less.
- ✓ Develop patience. Every concept cannot be easily understood. If any concept is taking more time, leave it and begin with easy one. It will build your confidence and you can take on the earlier concept with ease.
- ✓ Start preparing as early as possible. Do not wait till the end. Opening the book at the last moment makes you panic and results in great disappointment.

ప్రతిభ

భారతదేశంలోని ఆర్థిక సంస్కరణలను మూడు ప్రతిపాదనలకు సంబంధించిన అంశంగా పరిగణించాలి. అవి: ప్రయివేటీకరణ, సరళీకృత విధానాల అమలు, ప్రపంచీకరణ. ప్రయివేటీకరణ - ప్రభుత్వరంగ సంస్థలు, విధులను ప్రయివేటు రంగపరం చేయడాన్ని తెలుపుతుంది. సరళీకృత విధానాలు - ప్రభుత్వ ఆంక్షలు, నియంత్రణలను సడలించి పారిశ్రామిక, ద్రవ్య, విత్త, విదేశీ విధానం, విదేశీ పెట్టుబడుల్లో ఉదార వైఖరిని పాటించడాన్ని వివరిస్తాయి. ప్రపంచీకరణ - మూలధనం, సాంకేతిక విజ్ఞానం, వస్తుసేవలు, శ్రామిక గమనశీలతపై ఆంక్షలను తొలగించి స్వేచ్ఛా విధానం ద్వారా 'విశ్వ గ్రామానికి' మార్గం సుగమం చేయడాన్ని సూచిస్తుంది.

ప్రపంచీకరణ అంటే ఏమిటి...?

జనరల్ స్టడీస్

ఇండియన్ ఎకానమీ



రచయిత
సీహెచ్. వెంకట్ రెడ్డి
అసిస్టెంట్ ప్రొఫెసర్

భారతదేశంలో ఆర్థిక సంస్కరణలు

సంస్కరణలకు పూర్వం భారతదేశంలో వృద్ధిరేటు అల్పంగా, అసంతృప్తికరంగా ఉండేది. దీనికి కారణం ప్రభుత్వరంగ సంస్థల అసమర్థత, ప్రయివేటు రంగంపై నియంత్రణలు, విదేశీ మూలధనం, విదేశీ పెట్టుబడులపై ఉన్న ఆంక్షలు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో 1991 ప్రారంభంలో భారతదేశం తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంది. 1980 దశకంలో భారత ప్రభుత్వం అమలు చేసిన సురక్షితంకాని స్థూల ఆర్థిక విధానాలే ఆర్థిక అసమతౌల్యానికి దారితీశాయి. 1980-81 లో స్థూల దేశీయోత్పత్తిలో 5.1 శాతంగా ఉన్న కోశలోటు 1990-91 నాటికి 7.8 శాతానికి చేరుకుంది. ఈ లోటు సర్దుబాటు కోసం ప్రభుత్వం దేశీయ రుణ సమీకరణ చేసింది. 1980-81 లో ఈ రుణం స్థూల దేశీయోత్పత్తిలో 30 శాతం కాగా, 1990-91 నాటికి 50 శాతానికి చేరింది. ఇంతేకాకుండా విదేశీ వ్యాపార చెల్లింపుల శేషపు కరెంట్ ఖాతా లోటు 1980-81 లో స్థూల దేశీయోత్పత్తిలో 1.39 శాతం లేదా 2 బిలియన్ డాలర్లు కాగా, 1990-91 నాటికి 3.9 శాతం లేదా 9.7 బిలియన్ డాలర్లకు పెరిగింది. ఈ విపత్కర పరిణామాల కారణంగా భారత ప్రభుత్వ విదేశీ రుణం 1980-81 లో జీడీపీలో 12 శాతం ఉండగా, 1990-91 నాటికి 23 శాతానికి చేరింది. విదేశీ మారక నిధులు కేవలం ఒక వారానికి సరిపడే దిగుమతుల స్థాయికి పడిపోయాయి. ద్రవ్యోల్బణం 1980-81 లో 6.7 శాతం నమోదు కాగా 1990-91 నాటికి 10 శాతానికి చేరుకుంది. దీనికి తోడు 1990 ఆఖరి దశకంలో ఏర్పడిన గల్ఫ్ సంక్షోభం పెట్రోలు ధరల పెరుగుదలకు కారణమై ఆర్థిక సంక్షోభాన్ని మరింత తీవ్ర స్థాయికి చేర్చింది.

ఆర్థిక సంక్షోభాన్ని నివారించి అంతర్గత, బహిర్గత నమ్మకపు స్థాయిని నిలబెట్టుకోవడానికి అప్పటి ప్రధాని పి.వి.నరసింహారావు, ఆర్థిక మంత్రి మన్మోహన్ సింగ్ చొరవతో 1991 లో ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టారు. అందుకే వీటిని 'రావు-మన్మోహన్ నమూనా' అని కూడా పిలుస్తారు. ఈ సంస్కరణల ఫలితంగా భారతదేశ ఆర్థిక వ్యవస్థలో చెప్పుకోదగ్గ స్థాయిలో విధానపరమైన మార్పులు చోటు చేసుకున్నాయి. ప్రభుత్వం ప్రపంచస్థాయిలో దేశం శీఘ్రతర ఆర్థికాభివృద్ధి సాధించే దిశగా సరళీకరణ, ప్రయివేటీకరణ, ప్రపంచీకరణ (LPG) విధానాన్ని అమలు చేసింది.

ఆర్థిక సంస్కరణల లక్ష్యాలు

ఎ) కోశ లోటును, రెవెన్యూ లోటును తగ్గించడం.

బి) ప్రభుత్వరంగ పరిధిని తగ్గించి, ప్రయివేటు రంగానికి అప్పగించడం.

సి) పారిశ్రామిక లైసెన్సులు ఎత్తివేయడం.

డి) విదేశీ పెట్టుబడులను ప్రోత్సహించడం, విదేశీ వ్యాపారంలో సుంకాలు, కోటాలు ఎత్తివేయడం.

ఇ) ఆర్థిక వృద్ధిరేటును పెంచడం.

ఎఫ్) సంపూర్ణ ఉద్యోగితను సాధించడానికి ఉపాధిని విస్తరించడం.

జి) పేద, ధనిక వర్గాల మధ్య వ్యత్యాసాలు తగ్గించడం.

హెచ్) దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న జనాభాను తగ్గించడం.

ఐ) ప్రాంతీయ అసమానతలు తగ్గించడం.

సంస్కరణల్లోని ముఖ్యాంశాలు

1980 వ దశకం మధ్యలో రాజీవ్‌గాంధీ ప్రభుత్వం విదేశీ వర్తకం, సాంకేతిక పరిజ్ఞాన బదిలీ, విదేశీ మూలధనంపై ఆంక్షలను సడలించడానికి ప్రయత్నించినప్పటికీ, పూర్తిస్థాయి సంస్కరణలు మాత్రం 1991 లోనే జరిగాయి. ఈ నూతన ఆర్థిక సంస్కరణలను రెండు విధాలుగా చెప్పవచ్చు. 1) స్వల్పకాలానికి సంబంధించిన స్థూల ఆర్థిక స్థిరీకరణ చర్యలు, 2) దీర్ఘకాలానికి సంబంధించిన నిర్మాణాత్మక సర్దుబాటు చర్యలు.

స్థూల ఆర్థిక స్థిరీకరణ చర్యలు

ఆర్థిక వ్యవస్థలో వెంటనే సర్దుబాటు చేసేందుకు ఉపయోగించిన ఈ చర్యలనే డిమాండ్ నిర్వహణ చర్యలు అంటారు. దీనిలో భాగంగా ద్రవ్య సప్లయ్‌ని తగ్గించడం ద్వారా ద్రవ్యోల్బణాన్ని తగ్గించడం, కోశ సర్దుబాటు చర్యల్లో భాగంగా రాబడిని పెంచి, వ్యయాలను తగ్గించడం, విదేశీ చెల్లింపుల్లో లోటును తగ్గించేందుకు మూల్యహీనీకరణ లాంటి చర్యలను సూచించారు.

వీటిలో ప్రధానంగా పన్ను రాబడిని పెంచేందుకు 1991, 1998 లలో రాజా చెల్లయ్య కమిటీని, ప్రణాళికేతర వ్యయాన్ని తగ్గించేందుకు 2000 లో గీతాకృష్ణన్ కమిషన్‌ను నియమించారు. ఇవేకాకుండా పన్నేతర రాబడిని పెంచేందుకు నీటిపారుదల, విద్యుత్, రోడ్లు మొదలైన వాటిపై యూజర్ చార్జీలు విధించారు. కోశలోటును తగ్గించేందుకు భారత ప్రభుత్వం 2003 లో 'కోశ సంస్కరణల బడ్జెటరీ నిర్వహణ చట్టాన్ని' (FRBM) ప్రవేశపెట్టింది. దీనిలో భాగంగా అన్ని రాష్ట్రాలు రెవెన్యూ లోటును 2008–09 నాటికి 0 శాతానికి, కోశలోటును 3 శాతానికి తగ్గించగలగాలి. ఈవిధంగా తగ్గించిన రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలను అందిస్తుంది. విదేశీ వ్యాపార చెల్లింపుల్లో లోటును తగ్గించేందుకు 1991 జులై 1, 3 తేదీల్లో రెండు సార్లు మూల్యహీనీకరణ (18% నుంచి 19% మేరకు) చేశారు.

నిర్మాణాత్మక సర్దుబాటు చర్యలు

ఇవి దీర్ఘ కాలానికి చెందినవి. సప్లయ్ ఆర్థిక వ్యవస్థకు సంబంధించినవి. దీనిలో భాగంగానే భారత ప్రభుత్వం సరళీకరణ, ప్రయివేటీకరణ, ప్రపంచీకరణ అనే మూడు విధానాలను ప్రవేశ పెట్టడానికి కృషిచేసింది.

సరళీకరణ (Liberalisation)

ప్రభుత్వం నియంత్రిత, కేంద్రీకృత ఆర్థిక వ్యవస్థకు స్వేచ్ఛను కల్పించడాన్ని 'సరళీకరణ' అంటారు. అంటే ప్రభుత్వ జోక్యం తగ్గించి, మార్కెట్ శక్తులకు స్వేచ్ఛను కల్పించడం. లైసెన్సులు, పెట్టుబడి లాంటి విషయాల్లో సరళీకరణ వైపు మొగ్గుచూపారు. సంస్కరణలకు పూర్వం ఏ పరిశ్రమ స్థాపించాలన్నా ప్రభుత్వం నుంచి లైసెన్సులు పొందాల్సి వచ్చేది. కానీ, 1991 ఆర్థిక సంస్కరణల్లో భాగంగా, సరళీకరణ విధానం ద్వారా 18 రకాల పరిశ్రమలు మినహా మిగతా వాటికి లైసెన్సులు ఎత్తివేశారు. ప్రస్తుతం వీటి సంఖ్యను ఆల్కహాలు, సిగరెట్లు, ప్రమాదకర రసాయనాలు, రక్షణ పరికరాలు, పారిశ్రామిక పేలుడు పదార్థాల్లాంటి 5 పరిశ్రమలకు పరిమితం చేశారు.

విదేశీ పెట్టుబడులపై పరిమితిని సవరించారు. 49 శాతం అనే పరిమితిని ఎత్తివేశారు. చాలా పరిశ్రమల్లో 74 శాతం వరకు, కొన్ని గుర్తించిన పరిశ్రమల్లో 100 శాతం విదేశీ పెట్టుబడులను ఆహ్వానించారు. గనులు, పోర్టులు, టూరిజం, తేయాకు, కాఫీ, రబ్బరు లాంటి తోట పంటలు, కొరియర్ సేవలు లాంటి వాటిలో 100 శాతం విదేశీ పెట్టుబడులను అనుమతించారు.

ఏకస్వామ్యాల నియంత్రణ చట్టం (MRTP) పరిశ్రమల స్థాపన, విస్తరణకు అవరోధంగా మారిందని గుర్తించి సరళీకరణలో భాగంగా దీన్ని సవరించారు. మౌలిక రంగాలను ప్రభుత్వ రంగానికి పరిమితం చేసి, ఇతర పరిశ్రమల్లో ప్రయివేటు పెట్టుబడులను ప్రోత్సహించారు. పారిశ్రామిక తీర్మానాల్లో పరిశ్రమలను అత్యంత ప్రభావితం చేసిన వాటిలో 1991, జులై 24 న ప్రవేశపెట్టిన తీర్మానం ప్రధానమైంది. ప్రపంచీకరణ భావాలు దీనిపై ప్రభావం చూపాయి. ఆర్థిక సంస్కరణల్లో భాగంగా విదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని దిగుమతి చేసుకోవడానికి విధానాలను సరళతరం చేశారు. 1991 నుంచి విదేశీ మారక నియంత్రణ చట్టాన్ని (FERA) సడలిస్తూ, విదేశాల్లో భారతీయులు జరిపే లావాదేవీల విషయంలో స్వేచ్ఛను పెంచారు. చివరకు FERA ను 1999 లో విదేశీ మారక నిర్వహణ చట్టం (FEMA) గా మార్చారు. FEMA ను 2000 జూన్ 1 నుంచి అమల్లోకి తెచ్చారు.

ప్రయివేటీకరణ (Privatisation)

గత రెండున్నర దశాబ్దాలుగా ఎంతో ప్రాచుర్యం పొందిన పదం ప్రయివేటీకరణ. దీనికి అర్థం ప్రజల జీవన ప్రమాణాలను ప్రభావితం చేసే కార్యకలాపాల నుంచి ప్రభుత్వం వైదొలగి, మార్కెట్ వ్యవస్థను పటిష్ఠం చేయడం. పబ్లిక్ సంస్థల యాజమాన్యం, నిర్వహణ భారాన్ని ప్రయివేటుపరం చేసే ప్రయివేటీకరణ ప్రక్రియను 1969 లో ఆచార్య పీటర్ డ్రకర్ తన 'The Age of Discontinuity' లో ప్రస్తావించారు. 1980 లో మార్గరెట్ థాచర్ ఇంగ్లండ్‌లో పబ్లిక్ రంగ సంస్థలను ప్రయివేటు సంస్థలకు అప్పగించే ప్రక్రియ చేపట్టడంతో ఈ భావన ప్రాచుర్యంలోకి వచ్చింది.

1980 లలో మన దేశంలో కొన్ని రంగాల్లో ప్రయివేటీకరణ ప్రవేశ పెట్టినప్పటికీ ఆశించిన ఫలితాలనివ్వలేదు. ప్రపంచవ్యాప్తంగా రాజకీయ పరిణామాలు, దేశంలో ఏర్పడిన ఆర్థిక సంక్షోభం కారణంగా 1991 లో ప్రవేశపెట్టిన నూతన ఆర్థిక విధానం ప్రయివేటీకరణ ప్రక్రియకు పెద్దపీట వేసింది. పబ్లిక్‌రంగ సంస్థల యాజమాన్యం, ఆస్తులు ప్రయివేటుపరం చేయడం వల్ల సంస్థ యాజమాన్య సామర్థ్యం మెరుగుపడి, ఆర్థిక సమర్థత పెరుగుతుందన్న వాదం బలపడింది.

ప్రయివేటీకరణ ప్రక్రియను మన దేశంలో Disinvestment, ఇంగ్లండ్‌లో Denationalisation, ఆస్ట్రేలియాలో Prioritisations, బొలీవియాలో Industrial transition, బ్రెజిల్‌లో Destatisations, న్యూజిలాండ్‌లో Assets Sales Programme అనే భావనల ద్వారా అమలుచేస్తున్నారు.

1991 లో ప్రయివేటీకరణలో భాగంగా ప్రభుత్వానికి కేటాయించిన పరిశ్రమలను ప్రయివేటు రంగానికి అప్పగించారు. తద్వారా ప్రభుత్వ రంగానికి కేటాయించిన పరిశ్రమలను 8 కి తగ్గించారు. ప్రస్తుతం ఈ పరిశ్రమల సంఖ్యను 2 కి తగ్గించారు. అణుశక్తి, రైల్వే రవాణా మినహా మిగతా అన్ని పరిశ్రమలను ప్రయివేటు రంగంలో స్థాపించుకోవచ్చు.

ప్రయివేటీకరణలో భాగంగానే ప్రభుత్వరంగ సంస్థల్లోని పెట్టుబడుల ఉపసంహరణ విధానాన్ని రూపొందించారు. ప్రభుత్వరంగ సంస్థల్లో ప్రభుత్వానికి ఉన్న వాటాలను ప్రజలకు, సంస్థలకు, మ్యూచువల్ ఫండ్స్‌కు అమ్మివేయడాన్ని 'పెట్టుబడుల ఉపసంహరణ' (Disinvestment) అంటారు. వ్యూహాత్మకంకాని ప్రభుత్వరంగ సంస్థల్లో భారీగా పేరుకుపోయిన ప్రభుత్వ వనరులను సాంఘిక రంగం వైపు మళ్లించడం, మితిమీరుతున్న ప్రభుత్వ రుణ భారాన్ని తగ్గించే లక్ష్యంతో పెట్టుబడుల ఉపసంహరణ విధానాన్ని ప్రవేశపెట్టారు. పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా వచ్చిన నిధులను 75 శాతం సాంఘిక సేవలపై, మిగిలిన 25 శాతం లాభాలు వచ్చే ప్రభుత్వ రంగ సంస్థల్లో పెట్టుబడులు పెడతామని ప్రభుత్వం హామీ ఇచ్చింది.

ప్రభుత్వం అనుసరించే సరైన పెట్టుబడుల ఉపసంహరణ వ్యూహాన్ని సూచించమని ప్రొఫెసర్ రంగరాజన్ అధ్యక్షతన 1992 లో కమిటీని నియమించారు. అదేవిధంగా దీర్ఘకాలంలో ఉత్తమమైన పెట్టుబడుల ఉపసంహరణ కార్యక్రమాన్ని సూచించేందుకు జి.వి.రామకృష్ణ అధ్యక్షతన 1996 లో పెట్టుబడుల ఉపసంహరణ కమిషన్‌ను నియమించారు. తర్వాత దీన్ని పునర్ వ్యవస్థీకరించి ఆర్.హెచ్.పాటిల్ అధ్యక్షతన కమిషన్‌ను నియమించారు. పెట్టుబడుల ఉపసంహరణ ప్రక్రియను వేగవంతం చేయడానికి ఎన్డీయే ప్రభుత్వం 2000 లో పెట్టుబడుల ఉపసంహరణ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసింది.

ప్రపంచీకరణ (Globalisation)

వస్తుసేవలు, మూలధనం, సాంకేతిక విజ్ఞానం, శ్రామికుల ప్రవాహానికి ఎలాంటి అవరోధాలు ఏర్పడకుండా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలను అనుసంధానం చేసే ప్రక్రియను ప్రపంచీకరణగా వ్యవహరిస్తారు. ప్రపంచీకరణ నాలుగు అంశాల పరిధిలో జరుగుతుంది.

ఎ) వాణిజ్య అవరోధాలు తగ్గించి, వివిధ దేశాల మధ్య వస్తుసేవల ప్రవాహానికి ఉన్న ఇబ్బందులను తొలగించడం.

బి) సాంకేతిక విజ్ఞాన ప్రవాహానికి అనుకూల వాతావరణాన్ని కల్పించడం.

సి) మూలధన ప్రవాహానికి అనుకూల వాతావరణం కల్పించడం.

డి) శ్రామిక గమనశీలతను పెంచడానికి అనుకూలంగా ప్రోత్సహించడం.

ఆచార్య జగదీశ్ భగవతి 'దేశ ఆర్థిక వ్యవస్థను అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థతో అనుసంధానం చేసి వ్యాపారం, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, స్వల్పకాల మూలధనం, మానవ వనరులు, సాంకేతిక విజ్ఞాన ప్రవాహాన్ని కొనసాగించడాన్ని స్వేచ్ఛా ఆర్థిక ప్రపంచీకరణ'గా నిర్వచించారు. 'దేశాల రాజకీయ సరిహద్దులను దాటి ఆర్థిక కార్యకలాపాలను విస్తరించడమే ప్రపంచీకరణ' అని దీపక్ నాయర్ నిర్వచించారు.

ప్రపంచీకరణ లక్షణాలు

ఎ) అంతర్జాతీయ ద్రవ్య వ్యవహారాల్లో వేగవంతమైన వృద్ధి.

బి) వ్యాపార రంగంలో వృద్ధి వేగం సాధించడం, ప్రత్యేకించి బహుళజాతి సంస్థల వ్యాపార వృద్ధి.

సి) బహుళ జాతి సంస్థల ద్వారా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో పెరుగుదల.

డి) గ్లోబల్ మార్కెట్ల ఆవిర్భావం.

ఇ) రవాణా, కమ్యూనికేషన్ రంగాల శీఘ్రతర వృద్ధి వల్ల సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తరించడం.

ప్రపంచీకరణ దిశగా చర్యలు

భారతదేశం ప్రపంచీకరణ దిశగా మూడు ముఖ్యమైన చర్యలను చేపట్టింది. i) రూపాయి బహిర్గత విలువ సవరణ, రూపాయి పరివర్తనం.

ii) దిగుమతుల సరళీకరణ.

iii) వివిధ దేశీయ ఉత్పత్తి రంగాల్లో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం.

విదేశీ మారక ద్రవ్య మార్కెట్లో ప్రభుత్వ జోక్యం లేకుండా డిమాండ్, సప్లయ్ శక్తుల ద్వారా ద్రవ్యం విలువను నిర్ణయించడాన్ని ప్రపంచీకరణ ప్రక్రియలో అతి ముఖ్యమైన చర్యగా పరిగణిస్తున్నారు. 1991 లో నూతన ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టిన తర్వాత రూపాయిని పరివర్తనం చేసే ప్రయత్నం జరిగింది. ఈ దిశగా భారత ప్రభుత్వం రెండు దశల్లో జులై 1, 3 తేదీల్లో రూపాయి విలువను 18-19 శాతం వరకు తగ్గించి, మూల్యహీనీకరణ చేసింది.

ఆ తర్వాత సంపూర్ణ పరివర్తనం (Full Convertability) లక్ష్యాన్ని చేరుకునే ప్రయత్నంలో పురోగమన చర్యలు చేపట్టింది. 1992-93 బడ్జెట్‌లో పాక్షిక పరివర్తనం ద్వారా ద్వంద్వ మారకరేటు విధానాన్ని ప్రవేశపెట్టింది. ఈ పద్ధతిలో 40 శాతం విదేశీ మారక ద్రవ్య సంపాదనలను అధికార రేటు వద్ద, మిగిలిన 60 శాతం విదేశీ మారక ద్రవ్య సంపాదనలను మార్కెట్ నిర్ణయించిన రేటు వద్ద ఎగుమతిదారులు పరివర్తనం చేసుకున్నారు. 1993-94 బడ్జెట్‌లో వాణిజ్య ఖాతా లావాదేవీల ద్వారా పొందిన మారకపు ద్రవ్యాన్ని సంపూర్ణంగా (మార్కెట్ నిర్ణయించిన రేటు వద్ద) పరివర్తనం చేసుకునే అవకాశం కల్పించింది. 1994 ఆగస్టు 19 న వర్తమాన ఖాతా లావాదేవీలకు సంపూర్ణ పరివర్తనాన్ని ప్రవేశపెట్టింది.

హాయ్! బుజ్జీ!!

జీవితం అంటేనే
పోరాటం, అది ఎప్పుడూ
ధర్మం వైపునే ఉండాలి
– గౌతమ బుద్ధుడు





వడ్రంగి పిట్ట దాని ముక్కుతో చాలా వేగంగా చెట్టుకు రంధ్రం చేసేయగలదు. ఒక్క సెకెనులో అది ఏకంగా 20 సార్లు చెట్టుని పొడిచేయగలదంటే నమ్మగలరా?

కవలలేరి?


a


b


c


d





పదమూడేళ్ల పిల్లాడు... యోగా గురువయ్యాడు!

■ **ఎవరీ పిల్లాడు? మన పేజీలోకి ఎందుకొచ్చాడు?**

బోలెడు ఆసనాలు నేర్పించే యోగా గురువు. ఇంత వరకే అయితే చెప్పక్కర్లేదు. మన దగ్గర చిన్నారులు యోగా నేర్చుకోవడం మామూలే కావచ్చు. కానీ ఈ అబ్బాయిది మనదేశమే కాదు. అందుకే మన పేజీలోకి వచ్చాడు మరి.

■ **మరి పేరేంటీ? ఊరేంటీ?**

ఈ అబ్బాయి పేరు అడమ్ అవిన్. వయసు పదమూడేళ్లు. ఉండేది అమెరికా ఫ్లోరిడాలోని ఫోర్ట్ లాడెర్‌డేల్.

■ **అసలీ అబ్బాయి యోగా ఎక్కడ నేర్పిస్తాడు?**

పొద్దున్నే టీవీలో యోగా నేర్పించడం చూసే ఉంటారుగా. అలా ఈ పిల్లాడు కూడా ఇక్కడి 'చిల్డ్రన్స్ టెలివిజన్ నెట్‌వర్క్'లో చిన్నారులకు యోగాసనాలు చెబుతుంటాడు. ఈ కార్యక్రమానికి 'వుఫ్ శాంతి' అని పేరు కూడా పెట్టారు. పిల్లలకు బొమ్మలంటే తెగ ఇష్టం కదా... అందుకే అడమ్... పెద్ద కుక్కబొమ్మలాంటి దుస్తులు వేసుకుని టేడ్డీబేర్‌లా వస్తాడు. కెమెరా ముందు అక్కడున్న చిన్నారులకు రకరకాల ఆసనాలు నేర్పిస్తాడు. మంచి మంచి విషయాలు చెబుతుంటాడు. ప్రస్తుతం అక్కడ ప్రసారమయ్యే ఈ యోగా కార్యక్రమానికి ఆదరణ బాగా పెరిగిపోయిందట. అందుకే త్వరలో అమెరికా మొత్తం ప్రసారాలు చేయనున్నారు. ఫ్లోరిడాలో 'అతి చిన్న యోగా గురువు'గా పేరు తెచ్చేసుకుని ఫేస్‌బుక్‌ల్లాంటి వాటిల్లో వేల మంది అభిమానుల్ని తెచ్చేసుకున్నాడీ బుల్లి గురువు. అంతేకాదూ... చిన్నారుల ఆసుపత్రులకు వెళ్లి వాళ్లు సంతోషంగా ఉండటానికి సరదాగా యోగాసనాలు నేర్పిస్తున్నాడట.

■ **ఇంతకీ అడమ్‌కీ యోగాపై ఆసక్తి ఎలా వచ్చింది?**

అడమ్ వాళ్ల తాతయ్య 'నువ్వు నవ్వితే ప్రపంచమూ నవ్వుతుంది', 'నవ్వుతూ కృతజ్ఞతలు చెప్పాలి', 'మంచిగా ఆలోచిస్తే మంచే జరుగుతుంది' అనే మూడు మంత్రాలు చెప్పాడట. వాటి ప్రాముఖ్యతను అందరికీ చెప్పడానికి ఈ అబ్బాయి యోగా నేర్చుకుని పిల్లలకు చెప్పడం మొదలుపెట్టాడట. అడమ్ వాళ్ల అమ్మ రాసిన 'మై గ్రాండ్-డాగ్ వజ్ ఎ యోగా ఇన్‌స్ట్రక్టర్' పుస్తకానికి ఈ బుల్లి గురువు బొమ్మ కూడా వేశాడు. అచ్చం ఆ బొమ్మ వేషంలోనే తయారై టీవీలో యోగా చెప్పేస్తున్నాడన్నమాట.

■ **మరి మనం చూడలేమా?**

చక్కగా చూడొచ్చు. యూట్యూబ్‌లో ఈ కార్యక్రమానికి చెందిన వీడియోలున్నాయి. ఇంకా... త్వరలోనే యాపిల్ టీవీ, అమెజాన్ ఫైర్ టీవీ స్టిక్, సామ్‌సంగ్ స్మార్ట్ టెలివిజన్‌ల్లో ఈ యోగా గురువు కనిపించబోతున్నాడట.

పదసంపద!



రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Quip = ఎగతాళి
- మాతృక = అసలు గ్రంథం

నవ్వుల జల్లులు!



బిట్టు: అక్కా! కంచంలో భోజనంతో పాటు రెండు స్పూన్లు కూడా వేశావెందుకు?

అక్క: నువ్వే కదరా రెండు స్పూన్లు నెయ్యి వెయ్యమన్నావు!

– **డి. శ్రీలత,** హైదరాబాద్


....

తల్లి: చింటూ! బొంబాయి రవ్వ తీసుకురా ఉప్మా చేసి పెడతా...

చింటు: ఇప్పుడు నేనొక్కడినే బొంబాయి వరకూ ఎలా వెళతానమ్మా!

– **మా.శ్రీ. రాజు,** పాల్వంచ


చిలిపి ప్రశ్న



తెల్లకోడిపుంజు గుడ్డు ఏ రంగులో ఉంటుంది?

– **ఆర్. శ్యామల,** హైదరాబాద్

దారేది?



సుడోకు

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3X3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

2			4					
		6			7			3
	7	3	8	6		4		
4	2				1		3	
3				9				7
	6		2				9	8
		4		2	5	3	1	
6			3			5		
					4			2


రాయగలరా?

ఆధారాలతో ఆంగ్ల పదాలు రాసి రంగు గడుల్లోని అక్షరాల్ని వరుసగా చదివితే ఓ పదం వస్తుంది

1, 2, 3, 4, 5, 6

ఆధారాలు:
1. హంస 2. కోతి
3. ఎలుక 4. పాము
5. గుడ్లగూబ 6. గాడిద

హరికేన్, తుపాన్‌ల మధ్య తేడాలేంటి?



ప్రశ్న : హరికేన్, టైఫూన్, సైక్లోన్, తుపాన్‌ల మధ్య తేడాలేమైనా ఉన్నాయా?

– టి. రజని, దేవరపల్లి

జవాబు: ఇవన్నీ కూడా... మెల్లగా వీచే గాలిలో ఒక్కసారిగా మార్పులు రావడం ద్వారా గాలి వేగం మోతాదు పెరిగిపోవటం వల్ల తలెత్తే భారీ ప్రకృతి వైపరిత్యాలే. ఇవి పరిసరాల్ని నాగరిక జీవనాన్ని అతలాకుతలం చేస్తాయి. అయితే హరికేన్‌లు, టైఫూన్‌ల మధ్య తేడాని సాధారణంగా గాలి వేగాన్ని బట్టి విడమరుస్తారు. గాలివేగం గంటకు వంద కిలోమీటర్లను మించితే అది హరికేన్. గాలివేగం అంతకన్నా తక్కువగా ఉన్నట్లయితే టైఫూన్లు అంటారు. సైక్లోన్లు అంటే సముద్ర ఉపరితలంలో అల్పపీడన ద్రోణులు ఏర్పడ్డప్పుడు.... గాలి భూభాగం నుంచి సముద్రంలోకి వెళ్లి అక్కడ నీటి ఆవిరిని నింపుకుని తిరిగి తీర ప్రాంతాలకు చేరి ఉధృతమైన వర్షపాతానికి దారి తీస్తుంది. బంగాళాఖాతం, హిందూ మహా సముద్రాల్లో ఇలాంటి ద్రోణులు ఎక్కువగా ఏర్పడుతుంటాయి. గాలిలో పీడనాలు మారినా లేదా సైక్లోన్ల ద్వారా పెనుగాలులు వీచినట్లయితే వాటిని తుపాన్లు అంటుంటారు. శాస్త్రీయంగా ఈ నాల్గింటి మధ్య కచ్చితమైన వ్యత్యాసం లేదు. అమెరికా, మధ్య అమెరికా ప్రజలు అన్ని రకాల గాలి దుమారాల్నీ హరికేన్‌లు, టైఫూన్లు అంటుంటారు. ఆసియాలోని మనం వీటిని తుపానులు, సైక్లోన్‌లు అంటాం.

– **ప్రొ॥ ఎ. రామచంద్రయ్య,** నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక(తెలంగాణ)

జవాబులు: **రాయగలరా:** 1.Swan 2. Monkey 3. Rat 4. Snake 5. Owl 6. Donkey దాగిన పదం: Season **కవలలేరి:** a, c **చిలిపిప్రశ్న:** అసలు కోడి పుంజు గుడ్డే పెట్టదుగా!

సుడోకు:

2	5	1	4	3	9	7	8	6
8	4	6	1	5	7	9	2	3
9	7	3	8	6	2	4	5	1
4	2	9	7	8	1	6	3	5
3	1	8	5	9	6	2	4	7
5	6	7	2	4	3	1	9	8
7	8	4	6	2	5	3	1	9
6	9	2	3	1	8	5	7	4
1	3	5	9	7	4	8	6	2

మా చిరునామా: హాయ్‌బుజ్జీ విభాగం, ఈనాడు ప్రధాన కార్యాలయం, రామోజీ ఫిలింసిటీ, అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రంగారెడ్డి జిల్లా 501 512 email : hai@eenadu.net

రైల్వేబోర్డు ఛైర్మన్ ఆదేశాలతో అధికారుల పరుగులు

గుంతకల్లు రైల్వే (గుంతకల్లు), న్యూస్‌టుడే : కొత్తగా బాధ్యతలు చేపట్టిన రైల్వేబోర్డు ఛైర్మన్ అశ్వని లోహని ఆదేశాలతో రైల్వే అధికారులు పరుగులు తీస్తున్నారు. ప్రతి డి.ఆర్.ఎం. తన డివిజన్‌లోని రైల్వేలైన్లను వారం రోజుల్లో పూర్తిగా తనిఖీలు చేసి ట్రాక్ పరిస్థితిపై నివేదికను అందజేయాలని ఛైర్మన్ ఆదేశించడంతో డి.ఆర్.ఎం. ఇప్పటికే స్పందించారు. రోజూ ఒక సెక్షన్‌ను పరిశీలిస్తున్నారు. రైల్వేలో ఎక్కడా అవినీతి, పనులు చేసేచోట మహిళలపై వేధింపులు ఉండరాదని, మద్యం తాగి విధులకు రాకూడదని ఆదేశాల్లో పేర్కొన్నారు. అధికారులకు బొకేలు ఇవ్వడం, ఉత్సవాలను నిర్వహించడం, బహుమతులు ఇవ్వడం వెంటనే మానాలని సూచించారు. జాతి చక్రాలు రైల్వే చక్రాలపై ఆధారపడ్డాయని, అందరూ చక్రాలై పయనించాలన్నారు. రైల్వేస్టేషన్లు, రైళ్లను శుభ్రంగా ఉంచాలని, రైల్వేలో విక్రయించే ఆహార పదార్థాలు నాణ్యంగా ఉండాలని పేర్కొన్నారు. ఉద్యోగులు అంకితభావం కలిగివుండాలని తెలిపారు. ముందున్న సవాళ్లను ఎదుర్కోవడానికి ఆయా శాఖలకు చెందిన అధికారులు సిద్ధంగా ఉండాలని వివరించారు.

4న హిందీ వ్యాసరచన పోటీలు

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: జాతీయ భాషపై విద్యార్థులు ఏమేరకు పట్టు సాధించారో తెలుసుకోవడానికి హిందీ వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నామని డీఈఓ లక్ష్మీనారాయణ తెలిపారు. విద్యాశాఖ, హిందీ సేవాసదన్ సంయుక్త ఆధ్వర్యంలో పోటీలు ఉంటాయన్నారు. హిందూస్థాన్ మే ధర్మనిరేక్షత ఏవం హిందీ భాషా' అనే అంశంపై హిందీ మాధ్యమంలో వ్యాసరచన పోటీలు ఉంటాయి. సెప్టెంబరు 4న అనంతపురం సాయినగర్‌లోని మొదటి క్రాస్‌లో పోటీలు ఉంటాయి. పాల్గొనదలచిన విద్యార్థులు తమ పేర్లను సెప్టెంబరు 3లోపు నేరుగా లేదా ఫోన్ ద్వారా నమోదు చేసుకోవచ్చు. 6,7,8 తరగతులు జూనియర్స్, 9, 10 తరగతులు సీనియర్స్ విభాగంలో ఉంటాయి. 12న హిందీ దినోత్సవంలో నగదు బహుమతి, ప్రశంసాపత్రాలు అందజేస్తామన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: **ఆరాధన:** శతక శంఖారావం ముగింపు మహోత్సవం... 06-30: **అన్నదాత,** 07-00: **ఈటీవీ న్యూస్,** 07-30: **శుభమస్తు:** విద్యాగణపతి ప్రత్యేకత ఏమిటి? వ్యాపారం పెరగడానికి గణేశ శ్రీవాస్తురీత్యా ఏం చేయాలి?, 08-30: **టాలీవుడ్ టైమ్,** 09-00: **ఈనాడు సినిమా: పాడుతా తీయగా...** (వినీత్, హీరా).

మధ్యాహ్నం

12-00: **అభి'రుచి':** ఘుమ ఘుమలు **'వంకాయ బజ్జీ కూర',** మీచేతి వంట **'పెసల పులావ్', 'మేథి క్యారెట్ ఫ్రై',** జస్ట్ ఎ మినిట్ **'బేసిన్ బర్ఫీ'** తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: **స్టార్ మహిళ** (మెగా గేమ్ షో), 02-00: **అభిషేకం** (డైలీ సీరియల్), 02-30: **అత్తారింటికి దారేది** (డైలీ సీరియల్), 03-00: **సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2)** (డైలీ సీరియల్), 03-30: **ఆడదే ఆధారం** (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: **వసంతం** (డైలీ సీరియల్), 04-30: **జీన్స్-2** (రిపీట్), 05-30: **ఆడాళ్ళా మజాకా:** రావులపాలెం అతివలు ఉత్సాహంగా పాల్గొన్న గేమ్ షో..., 06-00: **శ్రీ భాగవతం** (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: **ఒకరికి ఒకరు** (డైలీ సీరియల్)

రాత్రి

07-00: **సావిత్రి** (డైలీ సీరియల్), 07-30: **మనసు మమత** (డైలీ సీరియల్), 08-00: **స్వాతిచినుకులు** (డైలీ సీరియల్), 08-30: **నా పేరు మీనాక్షి** (డైలీ సీరియల్), 09-00: **ఈటీవీ న్యూస్,** 09-30: **జబర్దస్త్:** మనసారా నవ్వుకోవడానికి మంచి సమయం..., 10-30: **జబర్దస్త్ జల్సాటైం...**

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 ఆనందోబ్రహ్మ రిపీట్
01:15 డిజె రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 ఈ-జంక్షన్ రిపీట్
సాయంత్రం
04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 పోవే..పోరా
09:00 పటాస్
09:30 మైకేల్ మదన్ కామరాజు
09:45 ది బ్రేకప్ కన్సల్టెంట్
10:00 ఆనందోబ్రహ్మ
10:15 డిజె
10:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
- ★ డా. ఈటీవీ (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 11:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
- ★ అమృతం (ఉ.8:00, మ.12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ – (ఉ.8:30, మ.01:00, రా.8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ.09:00, 10:30, మ.3:00, రా.09:00)
- ★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ.09:30, మ.2:00, సా.04:00, రా.7:00)
- ★ బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (ఉ.10:00, మ.2:30, రా.9:30).
- ★ విహారి (మ.12:00, సా.6:30, రా.10:00)
- ★ హెల్దీ డయాబెటిక్ (మ.1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: మిస్ 420 (అశ్విని నాచప్ప, రాజ్‌కుమార్), 10-00: మార్నింగ్ షో: రాధా కల్యాణం (రాధిక, చంద్రమోహన్), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: పోకిరి రాజా (వెంకటేశ్, రోజా), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఖబడ్దార్ (సాయికుమార్, భావన), రాత్రి: 7-00: ఫస్ట్ షో: బుద్ధిమంతుడు (ఏఎన్నార్), 10-00: యువ దర్శకుడు హను రాఘవపూడితో గుర్తుకొస్తున్నాయి...

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఫ్రైడ్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ మూంగ్ స్ప్రౌట్స్ దోశ, **ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో** – ఎగ్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ చికెన్ నగ్గెట్స్, **ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు** – చిట్టి చెగోడీలు & పులిహోర, **ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు** – స్వీట్ పన్నీర్ బుర్జీ, **ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (డయాబెటిక్ రెసిపీ)** – డైజెస్టివ్ డ్రింక్, **ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్"** - గన్ పౌడర్ & ఇడ్లీ, **మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా** (తమిళనాడు క్యూసైన్) - డ్రై ఫ్రూట్స్ సుజీయాం, **మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్** – రామ్ లడ్డూ, **మ.12.30, రా.8.45: "కా అండ్ కాఫ్" సూపర్ చెఫ్** - బ్రేక్‌ఫాస్ట్ ఉప్మా, **మ.12.45: సూప్స్ & స్టార్టర్స్** - ప్రాన్స్ అండ్ బేబీకార్న్ కట్‌లెట్, **మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (మిక్స్‌డ్ క్యూసైన్)** – లాంబ్ స్కీవర్స్ & జింజర్ గార్లిక్ ఆసియన్, **మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్)** - చికెన్ మిర్చి బజ్జీ, **మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్** – పెరటి రుచులు, **మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్** – కొల్హాపూరి పన్నీర్, **మ.2.30: చోటా షెఫ్** – చికెన్ చీజ్, **మ.5.15: స్నాక్స్** - పన్నీర్ చీజ్ తవ రోటీ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **లాలిజో పాపాయి, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: **శ్రీ సిద్ధివినాయక స్వామి మందిరం, ప్రభాదేవి, ముంబయి,** 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం,07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ,** 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: **శ్రీ అష్టవినాయక దర్శనం, మహారాష్ట్ర, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **లాలిజో పాపాయి,** 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ,** 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 31-08-2017

SVBC TTD

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడసేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - దత్తాత్రేయుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, లైవ్‌డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రీపీట్), **సాయంత్రం:** 04-30 క్షేత్రదర్శిని, 05-00 లైవ్ ఎస్.డి.సేవ + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాధం + శ్రీనివాస గద్యం + లక్ష్మీనరసింహ కరావలంబస్తోత్రం, 08-00 నేను - నాస్వామి, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 ఆలయదర్శనం - కర్నాటక, 09-30 దేవీ సప్తశతి - సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం అశ్వమేధపర్వం.

భక్తి TV

ఉదయం: 06-00 సాయిహారతి, 06-30 సద్గురు స్తోత్రం, 7-00 అర్చన, 7-30 సాయి గీతామృతం, 08-00 గణపతి దర్శనం, 08-30 మహాగణపతిం (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-00 శ్రీగణేశస్తోత్రం, 05-30 సాయి గీతామృతం, 06-00 సద్గురు స్తోత్రం, 07-00 భక్తివిశేషాలు, **రాత్రి:** 07-30 అమృతకలశం, 08-00 మహాగణపతిం(లైవ్), 08-30 రామాయణ తరంగిణి, 09-00 జై..జై..గణేశా:, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

Z తెలుగు

ఉదయం: 07-30 శుభమస్తు, 08-00 సినిమా: త్రిపుర, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా:పంచాక్షరి.

maa

ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: **రాజా రాణి, మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: **అందరివాడు, సాయంత్రం:** 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

GEMINI

ఉదయం: 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: ఇంగ్లీష్ పెళ్లాం ఈస్ట్ **గోదావరి మొగుడు, మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: వీడే, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 09-30 సినిమా: జేమ్స్‌బాండ్.

కంది సాగులో మెలకువలు

కందిని రబీలో కూడా సాగు చేయవచ్చని అనంతపురం జిల్లా ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సంపత్‌కుమార్ తెలిపారు. పత్తి, మిరప, పొగాకుతోపాటు ప్రత్యామ్నాయ పంటలైన పెసర, మినుము, సోయాచిక్కుడు, వేరుసెనగ వంటి పంటల్లో మిశ్రమ పంటగా సాగు చేయవచ్చు. రబీలో సెప్టెంబరు, ఆక్టోబరు మాసాల్లో ఏక పంటగా లేదా సహ పంటగా విత్తుకోవచ్చు. రబీలో చీడపీడల బెడద తక్కువ. 5-6 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. చౌడునేలలు, నీటి ముంపునకు గురయ్యే నేలలు పనికిరావు.

ఎరువులు: చివరి దుక్కిలో ఎకరాకు 2 టన్నుల పశువుల ఎరువు వేయాలి. ఖరీఫ్‌లో 8 కిలోలు, రబీలో 16 కిలోల చొప్పున నత్రజనిని అందించాలి. ఈ రెండు కాలాల్లోను 20 కిలోల చొప్పున భాస్వరం వేసుకోవాలి. అంతరపంటగా విత్తినప్పుడు, ఆయా పైరును బట్టి వేసే ఎరువు మోతాదు మారుతుంది. ప్రధాన పైరుకు అంతర పంటకు వేరువేరుగా ఎరువులు వేయాలి.

నీటి యాజమాన్యం: ఈశాన్య రుతుపవనాల ప్రభావం లేని ప్రాంతాల్లో రబీ కందికి 2 తేలికపాటి తడులు ఇవ్వాలి. ఈ తడులు మొగ్గ రాబోయే ముందు ఒకసారి, కాయదశలో మరోసారి ఇవ్వాలి.

కలుపు నివారణ: పెండిమిథాలిన్(30 శాతం) ఎకరాకు



ఆకుచుట్టు పురుగు ఆశించిన మొక్క

1.0-1.5 లీటర్లు లేక అలాక్లోర్(50 శాతం) ఎకరాకు లీటరు చొప్పున విత్తిన వెంటనే గాని మరుసటి రోజు కాని పిచికారి చేయాలి. విత్తిన 30, 60 రోజులప్పుడు గుంటకతో గాని, గొర్రుతో కాని అంతరకృషి చేయాలి.

సస్యరక్షణ: కంది పెరిగే దశలో ఆకుచుట్టు పురుగు ఆశిస్తుంది. ఆకులను, పూతను చుట్టగా చుట్టుకుని లోపల ఉండి గీరి తింటాయి. దీని ఉధృతి ఎక్కువగా ఉంటే, 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా 2 మి.లీ. క్వినాల్‌ఫాస్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

కాయతొలుచు పురుగు: ఈ పురుగు పూత, పిందె దశల్లో కాయలకు రంధ్రాలు చేసి గింజలను తింటూ ఒక కాయ నుంచి మరో కాయను ఆశిస్తుంది. దీని నివారణకు సమగ్ర సస్యరక్షణ చర్యలు తప్పక పాటించాలి.

మరుకా మచ్చల పురుగు: దీని నివారణకు క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. లీటరు నీటికి కలిపి మందులను మార్చుతూ వారానికొకసారి పిచికారి చేయాలి.

ఎండు తెగులు: ఈ తెగులు సోకిన మొక్కలు పూర్తిగా కాని మొక్కలో కొంతభాగం గాని ఎండిపోతాయి. ఎండిన మొక్కలను పీకి కాండం మొదలు భాగం చీల్చి పరిశీలిస్తే గోధుమ వర్ణపు చారలు కనిపిస్తాయి. ఈ తెగులు నివారణకు ఎలాంటి మందులు లేనందున, పొగాకు లేదా జొన్నతో పంట మార్పిడి చేసుకోవాలి.

వెర్రితెగులు: ఈ తెగులు నల్లి ద్వారా వ్యాపిస్తుంది. నల్లి నివారణకు లీటరు నీటికి 3 గ్రాములు నీటిలో కరిగే గంధకపు పొడి కలిపి వారినికొకసారి చొప్పున రెండు దఫాలుగా పిచికారి చేయాలి.

మాక్రోఫోమినా తెగులు: ఈ తెగులు సోకిన మొక్కలు ఎండిపోతాయి. ఈ పంటను ఎక్కువ కాలం ఒకే పొలంలో వేయకుండా పంటమార్పిడి చేయాలి.

– న్యూస్‌టుడే, అనంతపురం (వ్యవసాయం)

వరిలో జింకు లోపం

వివిధ ప్రాంతాల్లో సాగుచేస్తున్న పైర్లలో ప్రస్తుతం జింకు ధాతు లోపం కనపడుతోంది. రాష్ట్రంలో దాదాపు 65-70 శాతం నేలల్లో జింకులోపం ఉన్నట్లు మచిలీపట్నం వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు తెలిపారు. నల్లరేగడి నేలలు, క్షారభూములు, సున్నం అధికంగా ఉన్ననేలలు, మురుగునీరు నిల్వఉండే భూములు, వరుసగా వరిపంట సాగుచేసే నేలల్లో జింకు లోపాలు ఉంటాయన్నారు. ఈ లోపాన్ని సకాలంలో గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు.

లక్షణాలు: జింకులోపం ఉన్న వరిలో పైనుంచి 3 లేదా 4 ఆకులో స్పష్టంగా కనిపిస్తుంది. మధ్యఈనె ఆకుపచ్చ రంగును కోల్పోయి పసుపు వర్ణంగా మారి ఆకు చివర్లు మామూలు ఆకుపచ్చ రంగులోనే ఉంటాయి. ఒకోసారి ఈ లక్షణాలు నాటిన 2-4 వారాల మధ్య కనిపిస్తాయి. ఆకు చివర్లలో మధ్య ఈనెకు ఇరుపక్కల తుప్పు లేక ముదురు ఇటుక రంగులాంటి చిన్న మచ్చలు కనిపించవచ్చు. ఈ మచ్చలన్నీ కలిసిపోయి ఆకంతా వ్యాపించవచ్చు. ఈ లక్షణం దుబ్బుల మొదళ్లలోని ముదురు ఆకులమీద సాధారణంగా కనిపిస్తుంది. మురుగునీరు పారుదల లేని భూముల్లో ఇది ఎక్కువగా కనిపిస్తుంది. జింకులోపం ఉన్న ఆకులు చిన్నవిగా, నూలు కండెల ఆకారం కలిగి పెళుసుగా ఉండి, వంచగానే శబ్దంచేస్తూ విరిగిపోతాయి.

నివారణ: ప్రతి మూడు పైర్లకు ఎకరానికి 20 కిలోల జింకు సల్ఫేటును నాటేముందు వేసి జింకులోపాన్ని నివారించవచ్చు. చవుడు భూముల్లో ఎకరానికి 40 కిలోల జింకు సల్ఫేటు వేయాలి. జింకు లోపం పైరుమీద గమనించగానే 2 గ్రా. జింకు సల్ఫేట్‌ను లీటరు నీటికి కలిపి వారం వ్యవధిలో రెండు, మూడుసార్లు పిచికారీ చేయాలి.

– న్యూస్‌టుడే, గొడుగుపేట